


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 5 మార్చి 2025 10 పేజీలు


# అభ్యర్థుల్లో టెన్షన్... టెన్షన్...

# కొనసాగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ కౌంటింగ్



- మొదటి ప్రాధాన్యత ఓటు లెక్కింపు
- రెండో ప్రాధాన్యత ఓటుతో ఫలితం తెలిసేనా..??
- త్రిముఖ పోరులో విజయం ఎవరిదో..











**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్,నిజామాబాద్,ఆదిలాబాద్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుంది.కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతు ఉంది. సోమవారం ప్రారంభమైన లెక్కింపు ప్రక్రియలో చెల్లుబాటు అయిన ఓట్లు,చెల్లుబాటు కానీ ఓట్లను విభజన చేసారు.అందులో పట్టభద్రుల నియోజకవర్గ స్థానానికి పోస్టల్ బ్యాలెట్ తో కలిపి మొత్తం పోలైన ఓట్లు సుమారుగా 2,52,100 ఓట్లు పోలయినాయి.అందులో సుమారుగా 2,24,000 ఓట్లు చెల్లుబాటు అయినాయి. 28,000 ఓట్లు చెల్లుబాటు కాలేదు.చెల్లుబాటు కానీ ఓట్లను రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.మంగళవారం మొదటి ప్రాధాన్యత ఓటును లెక్కిస్తున్నారు.11 రౌండ్లలో 21 టేబుల్ లో లెక్కింపు కొనసాగుతుంది.బీజేపి అభ్యర్థి అంజిరెడ్డి,కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి,బీఎస్పీ పార్టీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మధ్య త్రిముఖ పోరు నడుస్తుంది.స్వల్ప ఓట్ల తేడాతో ముగ్గురి మధ్య పోటీ తీవ్రంగా ఉంది.మొదటి ప్రాధాన్యత ఓటుతో ఫలితం తెలిసేలా లేదు..బుధవారం జరిగే రెండవ ప్రాధాన్యత ఓటుతో ఫలితం తెలిసేలా ఉంది.దీనితో అభ్యర్థులు టెన్షన్ టెన్షన్ తో ఫలితాలపై ఎదురు చూస్తున్నారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో

# బిజెపి చరిత్రను సృష్టించింది

- మల్క కొమురయ్య ది చారిత్రక విజయం...
- బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కూడా గెలుస్తున్నాం
- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి , కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్, మెదక్ , అదిలాబాద్ శాసనమండలి ఉపాధ్యాయ ఎన్నికల్లో బిజెపి చరిత్ర సృష్టించిందని , టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య ది చారిత్రక విజయమని , ఎన్నికల్లో బిజెపికి అండగా నిలిచిన ఉపాధ్యాయులకు సెల్యూట్ చేస్తున్నా మని, రేయింబవళ్లు కష్టపడిన బిజెపి కార్యకర్తల ందరికీ శిరస్సు వంచి వందనాలు తెలియ జేస్తున్నట్లు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి , కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తెలిపారు. బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపు విజయోత్సవ ర్యాలీ మంగళవారం రోజున కరీంనగర్ పార్లమెంట్



కార్యాలయం నుండి కోర్టు చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ జరిగిన టీచర్స్ ఎమ్మెల్సీ (మిగతా 2లో)

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

- ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు



**సూర్య, హుజురాబాద్**

ఈనెల 5వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలకు హుజురాబాద్ పట్టణంలో విద్యార్థుల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లను చేశారు. హుజురాబాద్ పట్టణంలో ఇంటర్ విద్యార్థుల కోసం మూడు పరీక్ష కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల, మైనారిటీ గురుకుల పాఠశాల, కాకతీయ జూనియర్ కళాశాలలు సెంటర్ లుగా కేటాయించగా మొత్తం హుజురాబాద్ లో 898 మంది విద్యార్థులు మొదటి సంవత్సర పరీక్షలకు హాజరవుతున్నట్లు అధికారులు తెలిపారు.

## జగిత్యాల సబ్ రిజిస్టార్ కార్యాలయంలో

# చోరీకి యత్నం

- డిఎస్పీ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఘటన



**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని సబ్ రిజిస్టార్ కార్యాలయంలో మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి చోరీకి యత్నించారు. ఉదయం కార్యాలయం తెరిచేందుకు వచ్చిన సిబ్బంది కార్యాలయం(మిగతా 2లో)

# టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి చరిత్రను సృష్టించింది

**(మొదటి పేజీ తరువాయి)**

ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య విజయం కోసం తపస్ ప్రధాన భూమిక పోషించిందన్నారు. తపస్ నాయకత్వం ఈ ఎన్నికల్లో కష్టపడిన తీరును, దూకుడు చూసి ప్రస్తుతం ఉపాధ్యాయ సంఘాల్లో అలజడి మొదలైందని , ప్రస్తుతం ఎంతోమంది ఉపాధ్యాయులు తపస్ వైపు చూస్తున్నారన్నారు. ప్రధానంగా ప్రధాని నరేంద్ర మోడీ పాలను నమ్మి ఓటు వేస్తామని, 12 లక్షల 70 వేల టాక్స్ ఎగ్జామ్షన్ మరిచిపోమని ఎంతోమంది ఉపాధ్యాయులు ప్రచార సందర్భంగా తెలియజేశారని , శక్తివంతమైన దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న మహానీయుడు మోడీ పట్ల ఉన్న అభిమానాన్ని ఉపాధ్యాయులు ఎన్నికల్లో చూపించారని, వారందరికీ బిజెపి పక్షాన వందనాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అభ్యర్థిని నిలబెట్టలేని కాంగ్రెస్ , బి ఆర్ఎస్ లు బిజెపిని ఒడగొట్టడానికి అనేక కుట్రలు చేశాయని, ఆ రెండు పార్టీలు ఎన్నికల్లో ఒకటయ్యాయని , లోపాయి కారి ఒప్పందాలతో కోట్ల రూపాయలను పుట్నాలు పంచినట్టు పంచిన వాళ్లకు వ్యతిరేక తీర్పునిచ్చారన్నారు. 317 జీవో కోసం వ్యతిరేకంగా ఆనాడు కరీంనగర్ లో కొట్లాడిన బిజెపి కార్యకర్తలను ఉపాధ్యాయులు మర్చిపోలేదన్నారు. ఆరోజున కెసిఆర్ కు



భయపడి ఏ ఉపాధ్యాయ సంఘం కూడా కొట్లాడడానికి ముందుకు రాలేదని , కేవలం తపస్ ఒక్కటే ఉపాధ్యాయులకు అండగా నిలిచిందన్నారు. ఉపాధ్యాయులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను రాష్ట్ర ప్రభుత్వం గ్రహించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ , పిఆర్సి , 5 డి ఎ , గ్రాటివిటీ, పెన్షన్ లాంటి అనేక విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వివరిస్తున్న తీరుపై బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయులను కాంగ్రెస్ ప్రభుత్వం గోసపెడుతుందన్నారు. ఉద్యోగులకు రావాల్సిన ప్రమోషన్లను తప్పకుండా ఇవ్వాలన్నారు. పైసలు ఆపడానికి గత కెసిఆర్ లాంటి మూరు?డు 58 సంవత్సరాల నుండి 61 సంవత్సరాల వరకు వయో పరిమితిని పెంచారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని అవలంబిస్తే ఆ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఇవ్వకపోవడంతో కళాశాల యాజమాన్యాలు ఎంతో ఇబ్బంది పడుతున్నారాన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా కళాశాల యాజమాన్యాలు ఇబ్బంది పెడుతున్నాయని , దీనికి ప్రధాన కారణం ఫీజు రియంబర్స్మెంట్ బకాయి లేనన్నారు. దాదాపు 7,000 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాల్సి ఉందన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి , ఎంతోమంది మంత్రులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారం చేయడానికి వచ్చిన ఆ ఎన్నికల్లో కూడా వారికి నిరాశ ఎదురవుతుందని, ఈ ఎన్నికల్లో కూడా బిజెపి అభ్యర్థి మనస్ఫూర్తిగా గెలవాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు , కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో, దిశా నిర్దేశంలో ఇది మూడో విజయమన్నారు. ఇలాంటి విజయాలు ఇంతటితో ఆగవని , తెలంగాణలో బిజెపి శకం ఆరంభమైందని, కిషన్ రెడ్డి నాయకత్వంలో లోకల్ బాడీ ఎలక్షన్స్ లో బిజెపి శక్తి చాటి చెబుతామని, వార్డు మెంబర్ మొదలుకొని సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి, మున్సిపల్ కౌన్సిలర్, చైర్మన్, మేయర్ ఎన్నికల్లో పార్టీ క్యాడర్ ను గెలిపించాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు.

# జగిత్యాల సబ్ రిజిస్టార్ కార్యాలయంలో చోరీకి యత్నం

**(మొదటి పేజీ తరువాయి)**

వెంటిలేటర్లు తెరిచి ఉండటాన్ని గమనించి సబ్ రిజిస్టార్ కు సమాచారం ఇవ్వడంతో వారు టౌన్ పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు పట్టణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఎలాంటి నగదు ఉండదన్న విషయం తెలిసిందే కాగా నగదు కోసం చోరీ యత్నం జరుగలేదని స్పష్టం అవుతుంది. అయితే కోట్ల విలువైన ఆస్తులకు సంబందించిన పత్రాలు ఉండడంతో పత్రాలు దొంగలించేందుకు గుర్తు తెలియని వ్యక్తులు చొరబడ్డట్లు అనుమానిస్తున్నారు.

**ఇంటి దొంగల పనేనా?**

కాగా సబ్ రిజిస్టార్ కార్యాలయంలో విలువైన పత్రాలు ఉండడంతో వాటితో బయటి వ్యక్తులకు అవసరం ఎవరికి ఉంటుందని, ఇది ఇంటి దొంగల పనేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కొద్ది నెలల క్రితం సబ్ రిజిస్ట్రార్ గా సుజాత బాధ్యతలు చేపట్టగా వివాదాస్పద ఆస్తులు, లిటికెషన్ భూముల రిజిస్ట్రేషన్లను చేయడం లేదని చర్చ కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో వివాదాస్పద ఆస్తుల డాక్యూమెంట్లలో ఏదైనా పత్రాలను గుట్టుగా మార్చడం కోసం దుండగులు చొరబడ్డారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. కొందరు బ్రోకర్లు కొద్దిరోజులుగా వివాదాస్పద భూములను మరొకరి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయాలని ఒత్తిడి తీసుకువస్తున్నట్టు స్థానికంగా ప్రచారం జరుగుతుంది. సబ్ రిజిస్ట్రార్ ఎట్టి పరిస్థితుల్లోనూ ససేమిరా అనడంతో కొందరు బ్రోకర్ల ఆటలు సాగడం లేదని, ఈ క్రమంలో చోరీ యత్నం జరగడం చర్చానీయంశంగా మారింది.

**డిఎస్పి కార్యాలయానికి కూతవేటు దూరంలోనే....**

జగిత్యాల డిఎస్పీ కార్యాలయంతో పాటు కొద్ది దూరంలో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఉండి నిరంతరం పోలీస్ హడావిడి ఉండే ఈ ప్రాంతంలోని సబ్ రిజిస్టార్ కార్యాలయంలో చోరీకి యత్నించడం స్థానికంగా అందరిని విస్మయపరుస్తుంది. పోలీసులు రాత్రి పగలు అనే తేడా లేకుండా ఈ మార్గంలో సంచరిస్తారని తెలిసి కూడా చోరీకి యత్నించారంటే ఈ ప్రాంతంపై, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై పూర్తి పట్టు ఉన్నవారే ఈ చోరీ యత్నానికి పూనుకుని ఉంటారన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

# మల్కపేట రిజర్వాయర్‌కు నీటి విడుదల

**- నీటి విడుదలకు కృషి చేసిన ప్రభుత్వ విప్, కేకే మహేందర్ రెడ్డి - హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషితో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మిడ్ మానేర్ నుంచి కోనరావుపేట మండలంలోని మల్కపేట రిజర్వాయర్ కు నీటి పంపింగ్ మొదలైంది. యాసంగి పంటకు నీటిని అందిఇవ్వాలన్న రైతుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తోపాటు సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డిలు ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి నేటి విడుదలకు కృషి చేశారు. దీంతో మంగళవారం బోయిన్పల్లి మండలంలోని మిడ్ మానేరు ద్వారా కోనరావుపేట మండలం మల్కపేట రిజర్వాయర్కు నీటిని పంపింగ్ మొదలైంది.

**-మల్కపేట రిజర్వాయర్ పరిశీలించిన జిల్లా కలెక్టర్**

అంతకుముందు కోనరావుపేట మండలంలోని మల్కపేట రిజర్వాయర్, గేట్స్, అండర్ టన్నెల్,



పంప్ హౌస్, మోటార్లు, కంట్రోల్ రూం, విద్యుత్ సరఫరా వ్యవస్థలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం పరిశీలించారు. మల్కపేట రిజర్వాయర్ లో ప్రస్తుతం నీటి నిల్వ ఎంత ఉంది అని జిల్లా నీటి పారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి ని ఆరా తీయగా, ఈ రోజు 0.75 టీ ఎం సీ ల డెడ్ స్టోరేజ్ నీరు నిల్వ ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ బోయినపల్లి మండలంలోని మిడ్ మానేర్ నుంచి 0.5 టీఎంసీ నీటి విడుదలకు ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నట్లు తెలిపారు. ఈ నీరు మల్కపేట రిజర్వాయర్ కు చేరుకోగానే దీని పరిధిలోని ఎల్లారెడ్డిపేట మండలంలోని మైసమ్మ చెరువు, సింగసముద్రం చెరువుకు నీటిని తరలిస్తామని వివరించారు. నీటి పారుదల శాఖ అధికారులు నిత్యం అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉంటున్నారని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఈఈ కిషోర్, డీఈఈలు సత్యనారాయణ, శ్రీనివాస్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

**- హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు**

మిడ్ మానేరు నుండి మల్కాపేట రిజర్వాయర్కు నీటిని పంపింగ్ ప్రారంభించడం పట్ల ఈ ప్రాంతంలోని రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎండిపోతున్న పంట పొలాలను కాపాడేందుకు నీటిని విడుదల చేసేలా కృషిచేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# మల్క కొమురయ్య గెలుపుకు కృషి చేసిన సిపిఎస్ ఉద్యోగులకు కృతజ్ఞతలు

**- సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మ%శీ%డ్ల భాస్కర్**

**సూర్య గన్నేరువరం**



ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య గెలుపుకు కృషిచేసిన సిపిఎస్ ఉద్యోగులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. మంగళ వారం గుండ్ల పల్లెలో విలేకరులతో మాట్లాడుతూ కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల పరిధిలోని సిపిఎస్ ఉద్యోగులంతా ఏకతాటిపై ఉండి గెలుపులో పాలుపంచుకోవడం అభినందనీయమని అన్నారు. కరీంనగర్ నియోజ కవర్గ చరిత్రలో మొదటి ప్రాధాన్యత ఓటుతో విజయాన్ని కైవసం చేసుకుని మునుపెరుగని చరిత్రలో నిలిచిపోయారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. మల్క కొమురయ్య గెలుపుతో సిపిఎస్ ఉద్యోగులంతా ఆనందమయంలో మునిగిపోయారని అన్నారు. గెలుపులో పాలుపంచుకున్న సిపిఎస్ ఉద్యోగుల తో పాటు ఉపాధ్యాయులందరికీ టిసిపిఎస్ఈఏ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.

# తిమ్మాపూర్‌లో బీజేపీ సంబరాలు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా మల్క కొమురయ్య గెలుపొందిన సందర్భంగా మంగళవారం తిమ్మాపూర్ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. తిమ్మాపూర్ కేంద్రం నుండి సుమారు 100 బైక్ లతో ర్యాలీ బయలుదేరిన బీజేపీ కార్యకర్తలు అల్గునూర్ లో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.మండలం అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాడేది బీజేపీ యే అని గుర్తించిన ఉపాధ్యాయులు తపస్ బీజేపీ అభ్యర్థి మల్క కొము రయ్య ను మొదటి ప్రాదాన్యత ఓటుతో గెలిపించి ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకు తెలిసేలా చేశారని అన్నారు. 317 జివో రద్దు కోసం బీజేపీ అధ్యక్షునిగా ఉన్న సమయంలో బండి సంజయ్ చేసిన నిరసన దీక్ష తో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని పేర్కొన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే చేస్తుందని త్వరలో మూల్యం చెల్లించు కుంటుందని అన్నారు. జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,బిజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, ఓబీసి మోర్చా అధ్యక్షులు దుర్సెట్టి రమేష్, కిసాన్ మోర్చా నాయకులు బుర్ర శ్రీనివాస్,మధుకర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎన్నికలేవైన గెలుపు బీజేపీదే

**- మల్కా కొమురయ్య గెలుపుపై నేతల హర్షం**

**సూర్య గన్నేరువరం**

కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి మల్కా కొమురయ్య గెలుపు పట్ల గన్నేరువరం మండల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం గుండ్లపల్లి స్టేజి వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నికేశ్ మాట్లాడుతూ గల్లీ నుంచి ఢిల్లీ దాకా బీజేపీ ప్రభంజనం కొనసాగుతుందన్నారు. ఎన్నికలు ఏవైనా ప్రజలు బీజేపీ కి పట్టం గట్టి ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారు అని పేర్కొన్నారు. తాజాగా వెలువడిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్కా కొమురయ్య గెలుపుతో ప్రజలు బీజేపీ వైపు ఉన్నారని మరోసారి నిరూపితమైందన్నారు. ఇదే ఒరవడి రాబోయే రోజుల్లో కొనసాగుతుందని నికేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీజేపీ పార్టీ మెజార్టీ స్థానాల్లో గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్కా కొమురయ్య భారీ మెజారిటీతో గెలుపొందిన నేపథ్యంలో కరీంనగర్ లో నిర్వహించిన విజయోత్సవ సంబరాల్లో గన్నేరువరం మండలం అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ అధ్యర్యంలో నాయకులు భారీగా తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుంటుక శంకర్ విలాసాగరం రామచంద్రం, రాజిరెడ్డి ,కొలుపుల మహేందర్, అనిల్ రెడ్డి, పంబాల రాజశేఖర్, రామచంద్రం, సురేందర్, గాద వెంకన్న, గట్టు కిషన్, చంద్రశేఖర్, మండల సీనియర్ నాయకులు కారియకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ జీతాలు చెల్లించాలని మేజర్ గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల ధర్నా

**- కామారెడ్డి-సిద్ధిపేట రహదారిపై బైఠాయించి నిరసన.. - ఈవో తీరుపై మండిపాటు**

**సూర్య గంభీరావుపేట**



పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని గంభీ రావుపేట మేజర్ గ్రామపం చాయతీ పారిశుద్ధ కార్మికులు రోడ్డెక్కారు. మండల కేంద్రంలోని తెలంగాణ స్థూపం వద్ద కామారెడ్డి -సిద్దిపేట ప్రధాన రహదారిపై బైఠా యించి సుమారు గంటపాటు నిరసన వ్యక్తం చేశారు. గ్రామపం చాయతీ ఈవో ఎంపీడీవోకు వ్యతిరేకంగా నినా దాలు చేశారు. అనంతరం యూనియన్ లీడర్లు బిక్షపతి సకులవ్వలు మాట్లాడుతూ నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వక ఈవో కాలయాపన చేస్తున్నాడని జీతాలు అడుగుతే బెదిరిస్తున్నాడని గోడు వెళ్ళబోసుకున్నారు. గ్రామపంచాయతీ కార్మికు లను ఈవో హీనంగా చూస్తున్నాడని జీతాలు అడుగుతే చేస్తే చేయండి లేకపోతే వెళ్లి పోండి అంటూ దూషిస్తున్నాడని జీతాలు రాక కుటుం బాలను పోషించుకోవడం కష్టంగా మారిందని వాపోయారు.వెంటనే జీతాలు చెల్లిం చకపోతే సమ్మె బాట పడుతమని అన్నారు. నిరసన చేస్తున్న కార్మికుల దగ్గరికి ఎస్ఐ ఎల్ శ్రీకాంత్ సిబ్బంది తో చేరుకొని నిరసనకారుల ను శాంతింప చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతుగా బిజెపి టిడిపి నాయకులు సంఘీభావం తెలిపారు. ఎంపీడీవో రాజేందర్ ఎంపీ ఓ రాజేశ్వర్ ఈవో లక్ష్మణు లు నిరసన చేస్తున్న కార్మికు ల దగ్గరికి చేరుకుని వారం రోజుల్లో జీతాలు వచ్చేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.పెండింగ్ జీతాలు చెల్లించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని ఈ సందర్భం గా నాయకులు హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమం లో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గంట అశోక్, బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కోడె రమేష్ తెలుగుదేశం పార్టీ మండల అధ్య క్షుడు చేపూరి ప్రభాకర్, సీనియర్ నాయకుడు నారాయణ, గ్రామ పురోహితుడు పార్థసారథి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## విలాసాగర్ హైస్కూల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేసిన విద్యార్థులు

**.సూర్య బోయినపల్లి**



మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ ను మంగళవారం పీఎం శ్రీ కింద ఎంపిక కాబడిన మండలంలోని నర్సింగాపూర్ ఎంపీపీ ఎస్ పాఠశాల ఒకటో తరగతి నుండి 5వ తం గతి విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు ఆ పాఠ శాల హెచ్ఎం గుర్రం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు విలాసాగర్ హై స్కూల్‌కు ఉదయం ప్రార్థన సమయంకు చేరుకొని ప్రార్థనలో పాల్గొని పాఠశాలలోని లైబ్రరీ,సైన్స్ ల్యాబ్, త్రాగు నీరు, డిజిటల్ తరగతులు, బాలసభ, క్రీడల తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. మధ్యాహ్న భోజనం చేసి విద్యార్థులు పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి విద్యా ర్థుల అనుమానాలను నివృత్తి ఉపాధ్యాయుల ద్వారా చేసుకున్నారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి నెలుట్ల శ్రవణ్ కుమార్, విలాసాగర్ ప్రధానో ఉపాధ్యాయులు బొలగం శ్రీనివాస్‌లు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య రంగా అభివృద్ధి కోసం వివిధ పథకాలను ప్రవేశపెడుతూ వాటిని పాఠశాలల్లో అమలు అయ్యేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకుం టున్న యని,అందులో భాగంగా పిఎంశ్రీ ప్రవే శపెట్టిందని ఈ పథకం కింద రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నర్సింగా పూర్ ప్రాథమిక పాఠశాల రెండో విడతలో ఎంపికైం దని, ఈపథకం ద్వారా విద్యార్థులకు అన్ని రంగాలపై అవగాహన కలగడమే కాకుండా, పాఠశాల అభివృద్ధి నోచుకోవడం జరుగుతుంద న్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు ఆదేశాల మేరకు మండలంలోని అన్ని సౌకర్య కలిగి ఉండి, పురాతన హై స్కూల్ విలాసాగర్ ఎంచు కొని విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటనకు తీసుకెళ్లడం జరిగిందన్నారు.ఈ పథకం ద్వారా విద్యార్థులకు విద్యారంగం పట్ల మంచి అవగా హన కలుగు తుందని,ఈ పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ శ్రవణ్ కుమార్, హెచ్ఎం బొలగం శ్రీనివాసులు కోరా రు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యా యులు ఎం రాజిరెడ్డి, శోభారాణి, జోష్నారాణి,సురేందర్ రెడ్డి, పిడి ప్రభాకర్‌తో పాటు నర్సింగాపూర్ పి ఎం శ్రీ పాఠశాల ఉపాధ్యాయులు వోడ్నాల జగన్, సి ఆర్ పి తిరుపతి, తాత్కాలిక ఉపాధ్యా యులు దొంతర వేణి కళ్యాణి,జనగాం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తిలో బిజెపి శ్రేణుల సంబరాలు

**సూర్య చందుర్తి**



ఉమ్మడి కరీంనగర్-మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్ జిల్లాల టీచర్స్ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లు సాధించి విజయం సాధించడంతో మంగళవారం రోజున చందుర్తి మండల బిజెపి అధ్యక్షులు మోకిలె విజేందర్ ఆధ్వర్యంలో మండల బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ నాయకత్వంలో ఈ నాలుగు ఉమ్మడి జిల్లాలలో బిజెపి హవా కొనసాగుతుందని తెలంగాణలో బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు కోరు కుంటున్నారని రాబోవు కాలంలో బీజేపీ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పడు తుందని అన్నారు. ఉపాధ్యాయులు ఏకతాటిపై తమ అభ్యర్థికి ప్రాధాన్యత ఇచ్చి బిజెపి గెలుపుకు దోహదం చేసినందుకు ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరికొండ శ్రీనివాస్,బీజేపీ మండల కార్యదర్శి పెరుక గంగరాజు,షిరిడి మల్లేశం,మట్కాము మల్లేశం,చిర్రం తిరుపతి, చింతకుంట సాగర్, చింతకుంట శ్రీనివాస్,పర్శరాములు,పత్తిపాక శ్రీనివాస్, లింగాల రాజయ్య, తోట శంకర్, సిరికొండ తిరుపతి, మరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- ఐసిడిఏస్ సిడిపివో ఉమారాణి**

**సూర్య.ఇల్లంతకుంట**



అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐసిడిఏస్ సిడిపివో ఉమారాణి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఆనంతారం గ్రామంలోని గ్రామైక్య సంఘ భవనంలో మండలం పరిధిలో అంగ న్వాడీ అయాలకి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.సిడిపిఓ ఉమారాణి మాట్లాడుతూ సెక్టార్ పరిధిలోగల ఆయామ్మలు సమయపాలన పాటించాల న్నారు.అంగన్వాడీనీ ఎల్లపుడూ పరిశుభ్రంగా వుంచాలని,పిల్లలని శ్రద్ధగా చూసుకోవాలన్నారు. గర్భిణీ బాలింతలకి రుచికరమైన వంటలు చేయాల న్నారు. అంగన్వాడీలో పిల్లలకు నాన్యమైన భోజనం అందించాలన్నారు. పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలని సూచిం చారు.అంగన్వాడీ టీచర్ల, ఆయాలకు పదోన్నతి, నియమాకాలలో ఎలాంటి ప్రలోభాలకు గుర్రై మోసపోద్దన్నారు.ఈ సమావేశంలో సెక్తార్ సూపర్ వైజర్ లు సూర్యకళ, చంద్రకళ, అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం

**సూర్య బోయినపల్లి**



మల్కాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యులను ఘనంగా శాలువతో సన్మానించారు. ఉపాధ్యాయులు లవన్ కుమార్, శ్రీనివాస్ బదిలీ కావడంతో వారిని సన్మానించారు.ఈ కార్య క్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన సంఘాల అధ్యక్షులు అమ్మిశెట్టి భూమిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు నరసింహ రెడ్డి,ఉపాధ్యాయులు రాములు, జగత్ పాల్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే

**సూర్య బోయినపల్లి**



మండలం వెంకట్రావుపల్లి గ్రామం మాజీ సర్పంచ్ బూరుగుల నందయ్యకీ కుడి కాలుకు ఆపరేషన్ జరుగగా విషయం తెలుసుకొన్న చొప్పదండి మాజీ శాసన సభ్యులు రవిశంకర్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి తెలుసుకొన్నారు. వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షులు రాజారాం, మాజీ మండల కో-ఆప్షన్ మెంబర్ మహ్మద్ ఆజ్జు,మాజీ సర్పంచ్‌లు చిందం రమేష్,గుంటి శంకర్, ఆరెపల్లి రాజు, సోషల్ మీడియా కన్వీనర్ కమల్ గౌడ్, గ్రామ ఉపాధ్యక్షులు నల్లల కమలాకర్, సెంచు ఎల్లారెడ్డి, మోకిడే హరీష్,బుర్ర శ్రీనివాస్ గౌడ్, దూస రాజశేఖర్,ఉపసర్పంచ్ మేడిద మల్లయ్య,రవి,బూర్గుల మహేందర్ ఉన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు

**సూర్యముస్తాబాద్**



భారతీయ జనతా పార్టీ బలపరిచిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య, ఫలితాలలో విజయ దంక మోగించి న సందర్భంగా ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుంది అనడానికి ఈ ఫలితాలు నిదర్శనమని అన్నారు. విజయానికి సహకరించిన టీచర్స్ ఎమ్మెల్సీ ఓటర్లకు మరియు విజయానికి కృషి చేసిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు మెరుగు అంజాగౌడ్,జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి,జిల్లా కార్యదర్శి మీస సంజీవ్,మండల ప్రధాన కార్యదర్శి బాద నరేష్ ,నాయకులు చీట్నేని శ్రీనివాసరావు, మహేందర్, గూడబాల్ రెడ్డి,ఎదునూరి గోపి కృష్ణ,



పప్పుల శ్రీకాంత్, సత్తయ్య, ఓరగంటి సత్యం,ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్, రఘుపతి,పీరల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## దాచారం హైస్కూల్ వార్షికోత్సవం, పదవ విద్యార్థులకు వీడ్కోలు

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని దాచారం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికో త్సవం, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. మంగళవారం 6వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గత 5 సంవత్సరాల నుండి చదువుకోని పాఠశాలచదివి వదిలి వెళుతున్న పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు పాఠశాలతో వారి యొక్క గత స్మృతులను అనుభవాలను విద్యార్థిని విద్యార్థులతో గురువులతో పంచుకోన్నారు.9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి చదివి వెళుతున్న విద్యార్థులకు 10వ తరగతిలో మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి,పి ఏస్ హెచ్ ఎం బాల గౌడ్,సీనియర్ ఉపాధ్యాయులు తూం కుంట నరేందర్ రెడ్డి, శ్రీను, దావీద్, శ్రీనివాస్, ఆనంద్ కుమార్, సురేష్, సంజీవ్, శ్రవణ్, కోరియో గ్రాపర్లు



శివాని-సుమన్, బాల గౌడ్, పం.కార్యదర్శి బాలరాజ్,తల్లిదం డ్రులు,గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ పోరాట ఫలితమే టీచర్ల ఎమ్మెల్సీ ఘనవిజయం

## - ధర్మపురిలో బిజెపి సంబరాలు - ధర్మపురి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్

**సూర్య ధర్మపురి**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీచర్స్ ఎమ్మెల్సీగా మల్కా కొమురయ్య విజయం సాధించిన సందర్భంగా మంగళవారం స్థానిక గాంధీ కూడలిలో ధర్మపురి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో టపాకాయలు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గాజు భాస్కర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పనిచేసే విధంగా కార్యకర్తలు సిద్ధమయ్యారని అన్నారు. టీచర్ల సమస్యలు పరిష్కారానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కృషి ఫలితమే ఈ టీచర్స్ ఎన్నికల విజయమని



అన్నారు. బండి సంజయ్ 317 జీవో ఉపాధ్యాయుల కోసం ఎన్నో పోరాటాలు చేసి జైలుకెళ్ళిన సందర్భాలు ఉన్నాయన్నారు. టీచర్ల సమస్యలపై పోరాడేది కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఆలోచించిన టీచర్లు బిజెపి అభ్యర్థి మాల్క కొమరయ్యకు ఓటు వేసి గెలిపించారనీ తెలిపారు. రాబోయే పట్టు భద్రులు ఎమ్మెల్సీ కూడా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, బెజ్జారపు లవన్ కుమార్, మండలోజి సూరజ్, తిరుమందాస్ సత్యనారాయణ, అప్పం శ్రీనివాస్, స్తంభం కాడి శ్యామ్, ఆనందాస్ నవీన్, బాకీ అనిల్, బండారి గణేష్, కాశెట్టి శివసాయి, కాశెట్టి హరీష్, సుంకు మధుసూదన్, సంగి రాజేష్, బొమ్మకంటి రాకేష్, ఉయ్యాల వెంకటేష్, ఉయ్యాల శివకృష్ణ, కోల గంగాధర్, వేముల రమేష్, పులి శెట్టి మహేష్, పులి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా నక్కలగుట్ట నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

**సూర్య,రాయికల్**

మండలంలోని భూపతిపూర్ గ్రామంలో నక్కల గుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర పుణ్యక్షేత్ర అర్చకులు గిరిధరచార్యుల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు కాకూత్సం వెంకట రమణ,వెంకటకృష్ణ ఆధ్వర్యంలో వేద మంత్రోత్సవాల మధ్య,మేళా తాళాలు నడుమ,





భక్తుల గోవింద నామ స్మరణ మధ్య శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఇట్టి కళ్యాణ మహోత్సవానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, బిజెపి నియోజకవర్గం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులను పాలక మండలి సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా సాయంత్రం వేళ లక్ష్మి నరసింహ స్వామీ ఉత్సవమూర్తులను రథంలో ఎక్కించి గ్రామ పుర వీధుల గుండ శోభయాత్ర నిర్వహించారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో అధిక మొత్తంలో భక్తులు హాజరై స్వామి వారి కృపకి పాత్రుల య్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సంకోజీ మహేష్, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్ర శేఖర్,మాజీ వైస్ చైర్మన్ మహేశ్వర్ రావు,గ్రామ నాయకులు నిమ్మల శేఖర్,ముత్యం రెడ్డి, మహేందర్ గౌడ్,అన్నవేని వేణు, ఆలయ పాలకమండలి సభ్యులు, వివిధ గ్రామాల నాయకులు, మహిళలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాన్ని అభిమానించి చదివితే అద్భుత జ్ఞానం సొంతం

## - రాయికల్ తహసిల్దార్ ఖయ్యుం - ఘనంగా గ్రీన్ వుడ్ దశాబ్ది వేడుకలు

**సూర్య,రాయికల్**

ప్రతి ఒక్కరూ పుస్తకాన్ని అభిమానించి చదివితే అద్భుత జ్ఞానం సొంతం అవుతుందని రాయికల్ తహసిల్దార్ ఏం.ఏ ఖయ్యూం అన్నారు.రాయికల్ పట్టణంలోని గ్రీన్ వుడ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ దశాబ్ది వేడుకలు స్థానిక లక్ష్మీ గార్డెన్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాహాసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖాయ్యుం హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు ఓ లక్ష్యాన్ని ఏర్పరచుకొని,దాని దిశగా ముందుకు సాగాలని,తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నందున జీవితంలో మరింత అభివృద్ధి





చెందాలని ఆకాంక్షతో ముందుకు సాగాలన్నారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని, టీవీ,సెల్ ఫోన్ సామాజిక మాధ్యమాల వలన యువత విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోవద్దని, పుస్తకాన్ని అభిమానించి చదివితే దాని వలన అద్భుత జ్ఞానం లభించి,ఉన్నత గమ్యానికి చేరుకుంటారని అన్నారు. మండల అభివృద్ధి అధికారిని కే సుష్మ మాట్లాడుతూ విద్యార్థులకు ఐఐటీ లాంటి సాంకేతిక విద్యను అందించేందుకు ప్రోత్సాహం, శిక్షణను అందించడం పాఠశాల చేస్తున్న సాహసం అభినందనీయమని ఆమె అన్నారు. విద్యార్థులు విద్య పట్ల ఆసక్తి పెంచుకోవాలని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతులనులరించాయి. ఆధ్యాత్మికం,జానపదం, సినిమా పాటలు,నృత్య దృశ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు,మండల పరిషత్ అధికారి సుష్మ,ప్రభుత్వ వైద్యాధికారి శశికాంత్ రెడ్డి, ప్రవీణ్ చంద్ర,ఆర్ ఐలు పద్మయ్య, దేవా దాసు, కరస్పాండెంట్ మహేష్ రెడ్డి, యజ్ఞశ్రీ, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,అనిత, ప్రధానోపాధ్యాయులు రాజేష్,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వాసవి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్,ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన గొల్లపల్లి వేణు తండ్రి గొల్లపల్లి రాజన్న అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరామర్శించారు. వీరి వెంట రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,మండల కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు రవీందర్రావు, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, నాయకులు కోల శ్రీనివాస్ గన్నె రాజిరెడ్డి, పడిగేలా రవీందర్ రెడ్డి, మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్, కొండల్ రెడ్డి,బి.మోహన్, బేతి మోహన్ రెడ్డి,విజయ్,భరత్ రెడ్డి,నాగెల్లి గంగారాంతదితరులు ఉన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంకు విరాళం

**సూర్య-కథలాపూర్**



శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంకు మంగళవారం తునికి అశోక్ – లావణ్య, వామనమూర్తి, విజయ సారథిలు విరాళం అందజేశారు. దేవాలయంలో మరమ్మత్తుల నిమిత్తం తమ వంతుగా రూ: 50 వేల నగదును దేవాలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పాయికారి మురళి, మాజీ సర్పంచు మొలిగె శ్రీనివాస్,మాజీ చైర్మన్ జిల్లా సత్యనారాయణ, దేవాలయ కమిటీ సభ్యులు తోట గంగారెడ్డి, పంజాల రాములు, కొప్పేర మహిపాల్ రెడ్డి, జుంబర్తి రమేశ్, పాయికారి సురేష్, తునికి శ్రీనివాస్, కల్లెడ లింగం ఉన్నారు.

# ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి గొల్ల కేతమ్మ జాతర మహోత్సవం

## - హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని కట్కాపూర్ బీర్పూర్ మండలంలోని రంగసాగర్ గ్రామాల మధ్య ఉన్న వెన్నముద్దల గండి శ్రీ మల్లికార్జున స్వామి గొల్ల కేతమ్మ జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల మాజీ సర్పంచులు రాజమౌళి,భక్కయ్య,ఎంపిటిసిలు,గ్రామ యాదవ సంఘం నాయకులు మాదం మల్లేశం,ఇరు మండలాల నాయకులు రామచందర్రావు,మల్లారెడ్డి, గ్రామ యాదవ సంఘం నాయకులు యూత్ సంఘాల నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డీఈఓ ఆకస్మిక తనిఖీ

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముత్తునూర్ జడ్పీ హెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలలను మంగళవారం డీఈఓ శ్రీరామ్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న 10వ తరగతి విద్యార్థులు భయం లేకుండా పరీక్షలు వ్రాసి మంచి జిపీఏ సాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సీహెచ్. నర్సింగం, ప్రభాకర్, రాజేంద్రప్రసాద్, సృజనవేని పాల్గోన్నారు.

# ఘనంగా భరణి నక్షత్ర పూజలు

**సూర్య ధర్మపురి**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో భరణి నక్షత్ర పూజలు అత్యంత ఘనంగా నిర్వహించారు. భరణి నక్షత్రంను పురస్కరించుకొని మంగళవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుభంద దేవాలయమైన శ్రీ యమ ధర్మరాజు వారికి పురుషసూక్తం, శ్రీ లక్ష్మీ సూక్తం, మన్య సూక్తంతో అభిషేకం, ఆయుష్యహోమం, ప్రత్యేక పూజలు హారతి, మంత్రపుష్పం తదితర కార్యక్రమమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో దేవస్థాన సూపరింటెండెంట్ దేవల్ల కిరణ్, అర్చకులు నేరెళ్ల వంశీకృష్ణ, వొద్దిపర్తి కళ్యాణ్, అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, సంపత్ కుమార్, రాజగోపాల్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన మాజీ ఎంపీపీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని గుడ్ల పల్లె గ్రామానికి చెందిన పోలోజు శ్రీనివాస్ మాతృ మూర్తి పోలోజు వినోద ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పంపించిన 50 కిలోల బియ్యాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు బాధిత పోలోజు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేదురు రమేష్, కూస సతీష్, జునుమాల రాజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు అవినీతి అంటగట్టి బదనాం చేసింద్రు

**- చెక్‌డ్యాం వ్యర్థమన్న మంత్రి ప్రజలకు సమాధానం చెప్పాలే**

**- గోదావరి...మానేరు నీళ్లను ఆపాలనే ఏనాడు ఆలోచన చేయలే**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**సూర్య మంథని రూరల్**



భవిష్యత్‌లో ముందు తరాల కోసం ఆలోచన చేసి తాము అభివృద్ధి పనులు చేస్తే వాటికి కాంగ్రెస్సోళ్లు అవినీతిని అంటగట్టి బదనాం చేసి ప్రజలకు అన్యాయం చేశారని మంథనిమాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం మంథని మండలం అడవిసోమన్‌పల్లి గ్రామంలోని మానేరుపై నిర్మించిన చెక్‌డ్యాంను సందర్శించి చెక్‌డ్యాంలో నిలిచిన నీటిలో చేపలు పడుతున్న మత్స్యకారులను కలిసి ఉపాధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్పగా ఆలోచన చేసి అడవి సోమన్ పల్లి గ్రామంలోని మానేరుపై చెక్ డ్యాం నిర్మాణానికి శ్రీకారం చుట్టామని,ఈ చెక్‌డ్యాంతో అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆలోచనతో చెక్‌డ్యాం నిర్మిస్తే దానిపై మంథని ఎమ్మెల్యే రాద్దాంతం చేశారన్నారు.చెక్ డ్యాంలు వ్యర్థమని అసెంబ్లీలో మాట్లాడారన్నారు.ఎన్నికల ప్రచారంలో బాగంగా అడవిసోమన్‌పల్లిలో చెక్ డ్యాం కేవలం బీఆర్ఎస్ పార్టీ వాళ్ల ప్రయోజనాలకే నిర్మించారని, సైంటిఫిక్‌గా నిర్మించలేదని రకరకాలుగా మాట్లాడారని ఆయన గుర్తు చేశారు. అయితే ఈనాడు అడవిసోమన్‌పల్లి మానేరుపై నిర్మించిన చెక్‌డ్యాంతో భూగర్భ జలాలు పెరిగాయని, మత్స్యసంపదతో అనేక కుటుంబాలు ఉపాది పొందుతున్నాయన్నారు. అడవిసోమన్‌పల్లితో పాటు ఇతర గ్రామాలకు చెందిన మత్స్యకారులు ఇక్కడ చేపలు పట్టుకుని జీవనోపాధి పొందుతున్నారని ఆయన అన్నారు. అనేక ఏండ్లు ఈ ప్రాంతాన్ని పరిపాలించిన ఎమ్మెల్యే కుటుంబం ఏనాడు ఈ ప్రాంత ప్రజల గురించి ఆలోచన చేయలేదని, గోదావరి, మానేరు నీళ్లు వృధాగా పోయి సముద్రంలో కలుస్తున్నా కనీసం కాలు అడ్డం పెట్టి ఆపాలని, సాగు, తాగునీరు అందించాలని చూడలేదన్నారు. నేడు చెక్‌డ్యాంతో ఎంతో మంది ఉపాధి పొందుతుండగా భూగర్భజలాలు పెరిగి రైతులకు మేలు జరుగుతుందని, ఈ ప్రయోజనాలపై మంత్రి ఏమనిసమాధానం చెప్తాడని ఆయన ప్రశ్నించారు. దేశంలో రాష్ట్రంలో అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ మనల్ని చీకట్లోనే ఉంచాలని చూసిందే తప్ప ఏనాడు వెలుగులు అందించాలనే ఆలోచన చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కరకట్టలు నిర్మిస్తామని, ఇంకా అనేక పనులు చేస్తామని చెప్పిన ఎమ్మెల్యే అధికారంలోకి వచ్చి 15నెలలు గడుస్తున్నా ఒక్క పని చేయలేదని, 15నెలల కాలాన్ని వృధా చేశారని ఆయన అన్నారు. అడవిసోమన్‌పల్లి అనాదిగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తూ వస్తున్నా కేసీఆర్ నాయకత్వంలో ఓట్ల కోసం, కులాలు, పార్టీలు చూడకుండా ప్రజల కోసమే పని చేయాలని ఆలోచనతో ఇక్కడ చెక్‌డ్యాం నిర్మించామన్నారు. ఈ చెక్‌డ్యాం ద్వారా జరుగుతున్న ప్రయోజనాలను చూసైనా ఎమ్మెల్యేకు జ్ఞానోదయం కావాలని, ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే ఈ నియోజకవర్గంలో అద్బుతమైన కాళేశ్వరం ప్రాజెక్టు వస్తే దానిని నిర్వీర్యం చేసేందుకు కుట్రలుచేశారని, ఈ ప్రాంత ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టును సైతం వినియోగంలోకి తీసుకురావాలని ఆయన అన్నారు.

## నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు

**- ఐదు నిమిషాల ఆలస్యం వరకు అనుమతి**

**సూర్య మంథని**




ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుండీ ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు తెలుగు, హిందీ,సంస్కృతం, ఉర్దూ పరీక్షలకు విద్యార్థులు హాజరు కానున్నారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభం అయ్యే ఈ పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యం ఐనా అనుమతించనున్నారు. మంథనిలోని ప్రభుత్వ బాలికలు, బాలుర కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. సీ సీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరగనున్నాయి. పరీక్షా కేంద్రాల సమాచారాన్ని తెలిపే క్యు అర్ కోడ్‌ను హాల్ టికెట్లపై ముద్రించారు.విద్యార్థులు సమయానికి అరగంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. బాలికల కళాశాలలో 197 మంది, బాలుర కళాశాలలో 190 మంది ఈ పరీక్షలకు హాజరు కానున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను పోలీసులు అమలు చేయనున్నారు.

## మున్సిపల్ కార్మికులకు పెంచిన జీతం వెయ్యి రూపాయలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు

**సూర్య మంథని**



మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం పెంచిన జీతం వెయ్యి రూపాయలు ఇవ్వకపోవడం సిగ్గుచేటని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ పేర్కొన్నాడు. మంథని మున్సిపల్ కార్మికులతో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ కార్మికులకు వెయ్యి రూపాయల వేతనం పెంచి 9 నెలలు గడుస్తున్నా జిల్లాలో అన్ని మున్సిపాలిటీలో వేయి రూపాయల వేతనం అమలు చేస్తున్నా, మంథని మున్సిపాలిటీలో కార్మికులకు పెరిగిన వెయ్యి రూపాయల వేతనం ఇవ్వకపోవడం సిగ్గుచేటని, అలాగే గత నాలుగు సంవత్సరాలుగా కార్మికులకు సబ్బులు, నూనెలు, చెప్పులు, బట్టల కూలి డబ్బులు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని అన్నారు.అలాగే ఎన్ ఎం ఆర్ కార్మికులను కాంటాక్ట్ పద్ధతిన తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని కార్మికులకు పెరిగిన తొమ్మిది నెలల వెయ్యి రూపాయల వేతనాన్ని వెంటనే అమలు చేసి ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బావు రవి, యూనియన్ నాయకులు చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య, ఎడ్లపల్లి రాజయ్య, మల్లేష్, భాగ్య, సుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ పంపిణీ

**సూర్య ధర్మారం**



ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం దొంగతుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ అందించారు.అధ్యక్షులు దాడి సదయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని మా లాయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు దాడి సదయ్య, కార్యదర్శి కాల్వ రమేష్ ఉపాధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్, దాడి శ్రీనివాస్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సంకరి ఓదేలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లాలో నాలుగు పిఏసిఎస్ పరిధిలో సోలార్ ప్లాంట్‌లకు భూమి కేటాయింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సంఘం పరిధిలో (పిఏసిఎస్) సోలార్ ప్లాంట్లకు భూమిని కేటాయిస్తూ కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. కాల్వ శ్రీరాంపూర్ పిఏసిఎస్ పరిధిలో సర్వే నెంబర్ 597 లో నాలుగు ఎకరాలు, అప్పన్నపేట పిఏసిఎస్ పరిధిలో రాఘవా పూర్‌లో సర్వే నెంబర్ 1072లో నాలుగు ఎకరాలు, మంథని పిఏసిఎస్ పరిధిలో గుంజపడుగులో సర్వే నెంబర్ 651లో నాలుగు ఎకరాలు, నంది మేడారం పిఏసిఎస్ పరిధిలో ఖిలావనపర్తిలో సర్వే నెంబర్ 994లో నాలుగు ఎకరాలు కేటాయించారు. ఈ పరిధిలోని 33/11 కెవి సబ్ స్టేషన్‌కు అను సంధానం చేయడానికి రెండు కిలోమీటర్ల పరిధిలో సోలార్ నిర్మాణానికి ఈ భూములను కేటాయించారు. పీఎం కుసుమ్ పథకం కింద వీటిని నియమించనున్నారు.

## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్ట్‌లో ఈపి ఆపరేటర్‌గా పని చేస్తున్న కోదాటి రాము లావణ్య వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలవచర్ల గ్రామం గోకుల్ నగర్‌లో నివాసం ఉంటున్న ఒక నిరుపేద మహిళకు ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులను సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో అందచేశారు. అనంతరం కోదాటి రాము లావణ్య మాట్లాడుతూ నెలకు రూ.వంద-ఆపదలో అండ అనే స్ఫూర్తితో నిర్వహిస్తున్న సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందని, నిజ మైన పేదలను గుర్తించి వారికి సహాయం చేయడం చాలా గొప్ప విషయ మని మా పెళ్లి రోజు ఒక మంచి జ్ఞాపకం గా మార్చుకోవడానికి కృషి చేసిన సింగరేణి యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి, సింగరేణి యువ బలగం సభ్యులు బుడిగే క్రాంతి, మేకల మారుతి యాదవ్, మండ సురేష్, గండి శ్రీనివాస్, మర్రి ఓదెలు, బాబు జోసెఫ్, సమ్మయ్య యాదవ్, కొమాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆటల పోటీలు నిర్వహణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ రామగుండం-3 & అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో లేడీస్ క్లబ్ సభ్యులకు మంగళవారం సెంటినరీ కాలనీలోని సి.ఎన్.సి.ఓ.ఏ. క్లబ్ నందు నిర్వహించిన వివిధ ఆటల పోటీలను రామగుండం-3 ఏరియా సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి సుధాకర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని, గత కొద్ది సంవత్సరాలుగా సింగరేణి సంస్థ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహి స్తుందన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు ఈ నెల 8 వ తేదీన స్థానిక కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియ జేశారు. ఈ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుర్రం శ్రీహరి, నిర్వాహకులు సుధాకర్, నాగరాజు, లేడీస్ క్లబ్ సభ్యులు హరిణి తదితరులు పాల్గొన్నారు.

# కొడుకులకు, కోడళ్లకు కౌన్సిలింగ్

**సూర్య జగిత్యాల టౌన్**



కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులకు, వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ, బాగోగులు చేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రంకు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఆ కొడుకులు, కూతుర్లను,కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థనపై పిలిపించి వయో వృద్ధుల చట్టం పై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ 6 మాసాలకు పైగా జైలు శిక్ష, జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని, మాయ మాటలతో,బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేశారు.జిల్లా కేంద్రానికి చెందిన లగిశెట్టి లస్మయ్య, కాంతమ్మ అనే వృద్ధ తల్లిదండ్రులను వారి ముగ్గురు కుమారులు పోషించక వేధింపులకి గురి చేస్తున్నారని ,ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెంది జగిత్యాల పట్టణంలో నివసిస్తున్న వృద్ధ తల్లిదండ్రులు శనగుర్తి నారాయణ, పరమేశ్వరమ్మ లను జగిత్యాల లోనే వివిధ వ్యాపారాలు చేసుకుంటున్న ఇద్దరు కుమారులు, నిరాదరిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని , జిల్లా కేంద్రానికే చెందిన సాతం శెట్టి కనకయ్య,, వరమ్మల ను వారి కుమారుడు నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నప్పటికీ పోషించడం లేదనే కారణంగా గొల్లపల్లి, పెగడపల్లి, ధర్మపురి ,మల్యాల,కోడిమ్యాల మండలాలకు చెందిన వృద్ధ తల్లిదండ్రులు సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో గౌరిశెట్టి విశ్వనాథం,వెల్ముల ప్రకాశ్ రావు, దిండిగాల విఠల్, బైరి రాధ,విజయలక్ష్మి తదితరులు ఆ కనికరం లేని కొడుకులు,కోడళ్లకు ,కూతుర్లకు మంగళవారం కౌన్సెలింగ్ ఇవ్వడంతో వారు ఆ తల్లిదండ్రులను పోషిస్తామని, లేకుంటే తమపై చట్ట ప్రకారము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో కు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని నోటరీ అఫిడవిట్ పై ఒప్పంద పత్రం రాసిచ్చారు.



## మహిళలు ఆటల పోటీలలో ఉత్సాహం గా పాల్గొనాలి

**-సేవా అధ్యక్షురాలు జి.స్వరూపరాణిదేవేందర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

మహిళలు ఆటల పోటీలలో ఉత్సాహం గా పాల్గొనాలని మందమర్రి సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు జి.స్వరూపా రాణిదేవేందర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా మందమర్రి లోని సీఈఆర్ క్లబ్ లో మహిళలందరికి ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవా అధ్యక్షురాలు జి. స్వరూప రాణి దేవేందర్ విచ్చేసి మహిళలందరికీ ముందస్తుగా (అడ్వాన్స్) మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేసి పోటీలను ప్రారంభించారు. గ్లాస్ బాల్, బాల్ స్ట్రా, గ్లాస్ ఆన్ హెడ్, బాంబ్ ఇన్ బ్లాస్ట్, నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు మందమర్రి ఏరియాలోని సుమారు 200 మంది మహిళలు మరియు సింగరేణి లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో గెలుపొందిన మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనికేషన్ సెల్ , సేవాసమితి కోఆర్డినేటింగ్ ఆఫీసర్ ఎండి. ఆసిఫ్ (డివైపిఎం), మహిళా ఉద్యోగులు, చుట్టుపక్క ప్రాంత ప్రజలు, సేవ సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్ ఎం 6 వ కేనాల్ పనులను వెంటనే పునరుద్దరించాలి

**-2 వ రోజుకు చేరిన రైతుల రిలే నిరాహార దీక్ష-మాజీ సర్పంచ్ మద్దతు**

**సూర్య, ఇల్లంతకుంట. .**

కాళేశ్వరం 11 వ ప్యాకేజీ లో సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండలంలో నిర్మించిన రంగనాయక సాగర్ ప్రాజెక్టు నుండి( లెఫ్ట్ మెయిన్ )ఎల్ ఎం సిక్స్ కేనాల్ త్రవ్వకం నిలిచిన పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మండలం లోని పెద్ద లింగాపూర్ -దాచారం గ్రామాల శివారులో టెంట్ వేసి రైతులు రిలే నిరాహార దీక్ష మంగళవారంకు 2 వ రోజుకు చేరింది. రంగ నాయక సాగర్ నుండి ఎల్ ఎం సిక్స్ కేనాల్ కాలువ పనులు మండలం లోని దాచారం శివారు నుండి తంగళ్లపల్లి మండలం చిన్న లింగాపూర్ గ్రామ శివారు వరకు వున్న ఒక కిలోమీటర్ దూరం మేర నిలిచిపోయిన కాలువ త్రవ్వకం పనులు వెంటనే పునరుద్దరించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా దీక్ష శిబిరాన్ని సందర్శించిన పెద్ద లింగాపూర్ మాజీ సర్పంచ్ గోడిశేల జితేందర్ గౌడ్ మద్దతు ప్రకటించారు.





## పద్మశాలి సభను విజయవంతం చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

పద్మశాలి సభను విజయవంతం చేయాలని పద్మశాలి పెద్దపల్లి జిల్లా అడక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య పేర్కొన్నారు. మంగళవారం కమాన్పూర్ లో పద్మశాలి కుల బాంధవులతో కలిసి 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ 8 వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం సభలను హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఈ నెల 9న నిర్వహించే పోస్టులను ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలి ల సమస్యల పరిష్కారం తో పాటు ఆర్థికంగా రాజకీయంగా సామాజిక ప్రతినిధులతో ముఖాముఖి చర్చ చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం పై భవిష్యత్తు లో తీసుకునే వివిధ అంశాలను చర్చించడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా ఉన్న పద్మశాలీలందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి సభలను విజయవంతం చేయాలని స్థానిక సంస్థల నుండి మొదలుకొని చట్టసభల్లో పద్మశాలీలు ఉండేలా ఐక్యంగా ఉండి పోరాడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలిల కు ప్రాధాన్యత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి, బుర్ర లక్ష్మీనారాయణ, పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెగడ చందు, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు కుందారపు బాపు, తాటికొండ శంకర్, ఆడెపు రమేష్, బత్తుల సమ్మయ్య, చిటికెన రవి, బండి లక్ష్మణ్, కొండి రామ్మూర్తి, కొలిపాక వెంకన్న, ఆడెపు సంపత్, గడ్డం శ్రీను, వాడేటి వెంకటేష్, పొట్ల నరేష్, బిల్లా మల్లయ్య, కుందారపు చంద్రయ్య, కుందారపు పోచాలం, ఆడెపు శేఖర్, తవటం సాయి కుమార్, గడ్డం రవి తో పాటు పెద్ద సంఖ్యలో కుల బంధువులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా సింగరేణి పాఠశాల వార్షికోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ పరిధిలోని 8వ కాలనీ లోని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల( సెక్టార్ -3) లో మంగళవారం పాఠశాల 48 వ వార్షికోత్సవం విద్యార్థుల కేరింతల మధ్య అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ జి. శ్రీనివాస్, పాఠశాల కరెస్పాండెంట్ / డిజిఎం(పర్సనల్ ) అనిల్ కుమార్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. అలాగే శ్రీదేవి -శ్రీనివాస్,కవిత -అనిల్ కుమార్ విచ్చేసి వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో (వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, స్పోర్ట్స్ %డ% గేమ్స్ ) గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు వారి ఆటపాటలతో, నృత్యాలతో అందరినీ అలరించారు.




## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విజయం పట్ల బిజెపి నాయకుల సంబరాలు

**సూర్య,రాయికల్**



ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి మల్క కొమురయ్య అఖండ విజయం సాధించిన సందర్భంగా స్థానిక గాంధీ చౌక్ వద్ద రాయికల్ బిజెపి పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,టపాసులు కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీటీసీ ఆకుల మహేశ్,రాయికల్ పట్టణ ప్రధాన కార్యదర్శి బొడగం శ్రీకాంత్ రెడ్డి లు మాట్లాడుతూ మేధావి వర్గం టీచర్లు అందరూ బిజెపి వైపే ఉన్నారని, ఈ విజయంతో ముందు స్థానికంగా జరిగే అన్ని ఎన్నికలలో విజయం సాధిస్తూ,రాష్ట్రంలో రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి డబుల్ ఇంజన్ సర్కారుతో మోడీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి రాజశేఖర్, ఎమ్మెల్సీ కన్వీనర్ లు సాయిరాజ్, సామల్ల సతీష్,కడార్ల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కునారపు భూమేష్ఓబీసీ మోర్చ అధ్యక్షులు తోపారపు ఆశన్న,సింగని సతీష్,దళిత మొర్చ అద్యక్షుడు బన్న సంజీవ్,గిరిజన మోర్చ నాయకులు తిరుపతి నాయక్,సీనియర్ నాయకులూ బొమ్మ్మ్మ కంటి రామ్ గోపాల్, గాజంగి అశోక్,బూత్ అధ్యక్షులు అందే శంకర్,రవి కిరణ్, ఎల్లాగౌడ్,కంటే భూమేష్,గంట సుధాకర్,కనుక ప్రభాకర్,ఆడేపు రాజీవ్,కట్టెకోల రాజ్ కుమార్,నాయకులు సత్యం,చింత రాజేష్,మచ్చ శంకర్,తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు ఆత్రం రవి,పట్టణ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారుల సేవే ఎస్.బి.ఐ లక్ష్యం

**- రాయికల్ ఎస్.బి.ఐ మేనేజర్ పవన్ కుమార్**

**సూర్య,రాయికల్**



ఖాతాదారుల,వినియోగదారులకు సేవ చేయడమే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్ష్యమని రాయికల్ బ్రాంచి మేనేజర్ పవన్ కుమార్ అన్నారు.రాయికల్ మండలంలోని ఇటిక్యాల ఉన్నత పాఠశాల లలో మంగళవారం ఉపాధ్యాయ బృందం తో బ్యాంకు పక్షాన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.బి.ఐ ఖాతాదారుల కు ప్రవేశ పెడుతున్న పలు పథకాలపై అవగాహన కల్పించారు. సంవత్సరానికి రెండు వేలతో నలభై లక్షల ప్రమాద భీమా సౌకర్యం కలదని,పర్సనల్,హౌసింగ్ తదితర లోన్స్ ఆలస్యం లేకుండా సంబంధిత రిక్వైర్మెంట్స్ డాక్యుమెంట్ల ఆధారంగా వెంటనే రుణాలు మంజూరి చేస్తామని,డెబిట్ కార్డు లతో కూడా గల లాభాలను తెలిపారు.హైదరాబాద్ హైడ్రా కూల్చివేత లో ఎస్.బి.ఐ లోన్ మంజూరు చేసిన ఏ ఒక్క ఇల్లు కూడా కూల్చబడలేదని,అంత క్షుణ్ణంగా పరిశీలించి భవిష్యత్తులో కూడా వినియోగదారుడికి నష్టం జరుగకుండా ఎస్.బి.ఐ జాగ్రత్త వహిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, ఆర్.యు.పి.పి.టి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం,బ్యాంకు ఎఫ్.వో హరికృష్ణ,రాజ్యలక్ష్మి-శివకుమార్, ఉపాధ్యాయులు ఎద్దండి రమేష్ రెడ్డి,హన్మంతరావు,జియావుద్దీన్, ముజాహిద్,నాగలక్ష్మి,స్వర్ణలత,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గెలుపుతో బిజెపి సంబరాలు

**సూర్య - కథలాపూర్**



ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా మల్క కొమురయ్య గెలుపొందడంతో మంగళవారం మండల కేంద్రంలో బిజెపి నాయకులు పటాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొడిపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇది మోడీ విజయమని, బిజెపి బలపడుతుందనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. కొమురయ్యను ఎమ్మెల్సీ గా గెలిపించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆనంతరం ఒకరికొకరు స్వీట్లు పంపిణీ చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, రాచమడుగు వేంకటేశ్వర రావు, కాషోజి ప్రతాప్, సరెడ్ల రవి ,పిడుగు ఆనంద రెడ్డి, గడ్డం జీవన్ రెడ్డి, కథలాపురం మహేష్, గాంధారి శ్రీనివాస్, అనిల్, రాజేష్, రవి, శ్రీకర్, మధు, రాజేష్, సురేష్, వినయ్, గంగాధర్,లక్ష్మణ్, నరేష్,రాజు,శివ తదితరులు ఉన్నారు.

# ఘనంగా విద్యోదయ పాఠశాల 32 వ వార్షికోత్సవం

**సూర్య జమ్మికుంట**
జమ్మికుంట విద్యోదయ విద్యాసంస్థలలో 32వ వార్షికోత్సవ సంబరాలు వైభవంగా జరుపుకున్నారు. విద్యోదయ పాఠశాల డైరెక్టర్ జ్యోతి డైరెక్టర్ ఆర్యన్ కౌశిక్, అకాడమిక్ డైరెక్టర్ మహాలక్ష్మి సారధ్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విద్యోదయ స్కూల్ వ్యవస్థాపకుడైన యేబూషి రామస్వామిని గుర్తుకు తెచ్చి తమ మధ్య ఉన్న స్నేహ సంబంధాన్ని, రామస్వామి విద్యారంగానికి చేసిన కృషిని, కష్టాన్ని, సేవలను, పాఠశాల నిర్వాణ గురించి వివరించారు. జమ్మికుంట సీఐ వరంగంటి రవి మాట్లాడుతూ సమాజాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులను ఉద్దేశించి, చదువు గొప్పతనాన్ని విద్యార్థి చేయవలసిన మంచిని గురించి, చెడు మార్గాలను ఎంచుకోకుండా సవ్యమైన జీవితాన్ని గడపాలని, ఇతరులకు మార్గదర్శిగా ఉండాలని సూచించారు. ఎం ఈ ఓ వేముగంటి హేమలత



చదువు గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించింది. కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలని, అన్ని రంగాల్లో రాణించాలని, దానికి మీ కృషి ఎంతో అవసరం అని విద్యార్థులకు తెలిపారు మంచి మార్కులు సాధించి, విద్యోదయ పాఠశాలకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని కోరుకున్నారు.విద్యోదయ పాఠశాల డైరెక్టర్ ఆర్యన్ కౌశిక్ తన తండ్రి అయిన రామస్వామి 45 మంది విద్యార్థులతో ప్రారంభించి, 3500 మంది విద్యార్థులుగా అభివృద్ధి చేసి ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించి, విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపారనే విషయాలను గుర్తు చేశారు. తల్లిదండ్రుల సహాయ సహకారాలు, విద్యాభిమానుల, శ్రేయోభిలాషుల ఆశీస్సులు తనకుంటే తండ్రి ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలోనూ, అహర్నిశలు శ్రమిస్తానని, రామస్వామి లేని లోటును తీరుస్తానని అన్నారు. అనంతరం ఆటలపోటీలు, క్విజ్ పోటీలు వంటి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు. విద్యార్థిని, విద్యార్థుల నాటకాలు, సాంస్కృతిక నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.



## పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించాలి

**సూర్య కొత్తపల్లి**
ఇంటర్మీడియట్ పరీక్షలలో ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్తగా పరీక్షలు రాసి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థిని విద్యార్థులకు కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ ప్రముఖ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు సబ్జెక్టుల పట్ల ఎటువంటి భయాందోళనలకు గురికావద్దు అని స్వేచ్ఛగా పాజిటివ్ మైండ్‌తో పరీక్షలు రాసి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## ప్రకటన

బైరి మల్లయ్య R/O రామాజీపేట్, రాయికల్ మండలం, జగిత్యాలజిల్లా, తెలంగాణ అను నేను తెలియజేయునది ఏమనగా నాకు గల పాస్‌పోర్ట్‌లో ఇంటిపేరు బజారు అని ఉంది.కావున బైరి మల్లయ్య మరియు బజారు మల్లయ్య రెండు పేర్లు నావేనని తెలియజేస్తున్నాను.

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై పోరాడుతాం

## - టిపిటిఎఫ్ నాయకులు

**సూర్య కరీంనగర్ టౌన్**
కరీంనగర్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల లో టిపిటిఎఫ్ ఆశయాలు,విధానాలతో ఏకీభవించి ఉపాధ్యాయ,అధ్యాపక సంఘాలు బలపరిచిన టి పి టి ఎఫ్ అభ్యర్థి వై.అశోక్ కుమార్ వైపు నిజాయితీగా నిలబడి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసిన 2621 మంది ఉపాధ్యాయ అధ్యాపకులకు మరియు మద్దతుగా నిలిచిన ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలకు టిపిటిఎఫ్ పక్షాన ఉద్యమాభి వందనాలు తెలుపుతున్నాం అని టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్ అనిల్ కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో విద్యారంగం సంక్షోభంలో ఉంది. పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో, భౌతిక వనరులను అభివృద్ధి పరచడంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తున్నది. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేటాయిస్తున్న నిధులను పరిశీలిస్తే విద్యారంగం పట్ల ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధి ఏమిటో తెలుస్తుంది. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య దొరుకుతుందనే నమ్మకం ప్రజల్లో లేకుండాపోయింది. దీని ఫలితంగా ప్రైవేటు,కార్పోరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉన్నాయి. విద్య మొత్తం ప్రభుత్వ ఆధీనంలో కొనసాగడానికి, విద్యార్థులకు నాణ్యమైన శాస్త్రీయమైన విద్య అందించుటకు, తరగతి గదిలో సమస్యలు లేని ఉపాధ్యాయుడిని నిలబెట్టుటకు, ఉపాధ్యాయుల మరియు విద్యా రంగం పక్షాన నిలబడి టి పి టి ఎఫ్ నిరంతరం పోరాడుతుందని తెలుపుతున్నాము. విద్యారంగంలో శరవేగంగా వస్తున్న ప్రైవేటీకరణ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా కలిసివచ్చే సంఘాలతో ఐక్య ఉద్యమాలను నిర్మిస్తాం. ప్రభుత్వం ఎన్నికలలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు, విద్యా రంగంలో కాంట్రాక్టు వ్యవస్థ రద్దు, కేజీబీవీ టీచర్లకు రెగ్యులరైజేషన్, పర్యవేక్షణ పోస్టులలో టీచర్లకు ప్రమోషన్లు తదితర సమస్యలతో పాటు మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్ల, విద్యార్థుల సమస్యల పరిష్కారానికై, పెండింగు బిల్లులు,డీఏల విడుదలకు, పీఆర్సీ అమలుకు మెజారిటీ ఉపాధ్యాయుల మద్దతును కూడగట్టి ఉద్యమిస్తాం.ఇప్పటివరకు టీచర్లు అనుభవిస్తున్న సౌలభ్యాలన్ని ఉద్యమాల ద్వారానే సాధించబడ్డాయనే వాస్తవాన్ని గ్రహించి, ఉపాధ్యాయ విద్యారంగ అపరిష్కృత సమస్యలకై ఉద్యమబాట పట్టాలని కోరారు.

## సహృదయతను చాటుకున్న మాజీ కౌన్సిలర్ లావణ్య

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల అనారోగ్యంతో హుజురాబాద్‌కు చెందిన చిరు వ్యాపారి తోట సత్యనారాయణ మృతి చెందగా ఆ కుటుంబానికి బియ్యం, 5000 రూపాయల ఆర్థిక సహాయం చేసి 26వ వార్డు మాజీ కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య- నర సింహారెడ్డి తన సహృదయతని చాటుకున్నారు. పట్టణంలోని పాపారావు బొంద వద్ద చిరు వ్యాపారం చేసుకుంటున్నా తోట సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి భార్య సుశీల, కుమారుడు కుటుంబ పెద్ద మృతి చెందడంతో ఇబ్బందుల్లో ఉన్నారు. వారి బాధలను చూసిన మాజీ కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య - నరసింహా రెడ్డి స్పందించి బస్తా బియ్యం, 5000 రూపాయల నగదును అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా నేనున్నా అనే భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి ఆర్థికంగా చేయూతనిచ్చిన మాజీ కౌన్సిలర్ లావణ్య-నరసింహా రెడ్డిని పాపారావు బొంద చిరు వ్యాపారస్తులు అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆర్వీన్ ట్రీ లో ఎంతుసియా 2025 వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
ఆర్యన్ ట్రీ పాఠశాలలో 2024-25 సంవత్సరానికి గాను వార్షిక దినోత్సవ వేడుకలు ఏంతుసియా 2025 పేరుతో ఎంతో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా మహాత్మా జ్యోతి బాబులే రెసిడెన్షియల్ స్కూల్స్ జాయింట్




సెక్రటరీ శ్యాం ప్రసాద్ లాల్‌ని వేదిక పైకి సాదరంగా ఆహ్వానించగా పాఠశాల యాజమాన్యం బి. రమణ రావు, కరెస్పాండెంట్ బి. విజయలక్ష్మి ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ఆరంభించారు. కార్యక్రమంలో విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను ముఖ్యంగా శ్రీనివాస కళ్యాణం వంటి పలు కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వ్యాఖ్యాతలుగా విద్యార్థులు కార్యక్రమాలను అద్భుతంగా ముందుకు నడిపించగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన తీరు ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్యాం ప్రసాద్ లాల్



విద్యార్థులకు తమ ప్రత్యేక అభినంద నలు తెలియ చేశారు. పాఠశాల చైర్మన్ బి. రమణ రావు మాట్లాడుతూ వార్షిక దినోత్సవ వేడుకల ద్వారా విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసే అవకాశం లభిస్తుందని, ఇవి వేదిక పట్ల విద్యార్థులకున్న భయాలు పోయే విధంగా చేస్తాయని, అంతే కాకుండా విద్యార్థులకు వారి జీవితాలలో తీపి జ్ఞాపకాలుగా మిగిలి పోతాయని తెలియ చేస్తూ విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలతో పాటు కృతజ్ఞతలు తెలియచేశారు.

## యువకుడి అదృశ్యం

**- కేసు నమోదు చేసిన ఎస్సై బండి రాజేష్**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన బింగి చిరంజీవి(30) అనే యువకుడి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్ తెలిపారు.మార్చి 1న సాయంత్రం నాలుగు గంటల సమయంలో వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాకపోవడంతో చిరంజీవి తల్లి బింగి గౌరవ్వ ఇచ్చిన దరఖాస్తు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్ తెలిపారు.వారు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.తప్పిపోయిన యువకుడిని ఎవరైనా చూసినట్లయితే చిగురుమామిడి ఎస్సై ఫోన్ నెంబర్ కు 8712670772 సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.చిరంజీవి కరీంనగర్,హుస్నాబాద్, చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తున్నారని తెలిపారు.

## బేతిగల్‌లో రెండవ రోజు కొనసాగుతున్న గ్రామ దేవతల ప్రతిష్టాపన ఉత్సవాలు

**- జాతరను తలపిస్తున్న బేతిగల్ గ్రామం**

**సూర్య, వీణవంక**
వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో మంగళవారం భూలక్ష్మి - మహాలక్ష్మి, బొడ్రాయి జాతర యాగశాల ప్రవేశం, శాంతి పాఠం, కుంభ



ఆవాహన, ఆరాధన, అహహిత దేవత వాహనం, విగ్రహాలకు పంచామృతా



భిషేకం చేసుకున్న సందర్భంగా గ్రామ దేవతల ప్రతిష్ట ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగగా, గ్రామ ప్రజల సమక్షంలో ఆడబిడ్డలు మంగళహారతుల గ్రామదేవతలైన భూలక్ష్మి - మహాలక్ష్మి, బొడ్రాయి దేవతల అనుగ్రహంతో, అష్టదిక్పాలకులు దద్దరిల్లిలా, గ్రామ దేవతలకు అర్చనలు, అభిషేకాలు, సంకల్ప బలంతో హిందూ సంప్రదాయబద్ధంగా, హైందవ ధర్మంతో కూడిన మంత్ర, శాస్త్ర యుక్తంగా బ్రాహ్మణులు పూజలు జరిపిస్తూ సకల దేవతల అనుగ్రహం గ్రామానికి ఉండాలని, సకల దోషాలు పోయి సకల శుభాలు కలిగి గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో, సిరిసంపదలతో కలిగి ఉండాలని కోరుకొని గ్రామ ప్రజలు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వైభవంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం





**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 46వ అధ్యయన బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఆలయంలో స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, నూతనఆభరణాలను అలంకరణ చేశారు. అనంతరం ఆలయ ప్రధానార్చకుడు గోవర్ధన వెంకటా చార్యులు, శ్రీకాంతా చార్యులు వేదమంత్రాల నడుమ స్వామి, అమ్మవార్ల కళ్యాణమహోత్సవ ఘట్టాలను భక్తులకు వివరించారు. ముత్యాల తలంబ్రాలతో స్వామి, అమ్మవార్ల కళ్యాణం జరిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుమారి జక్కుల ప్రవణ్య నృత్య ప్రదర్శన అలరించింది. ఆలయంలో కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకుఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, డీటీసీ పురుషోత్తం, డీటీఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఆలయ కమిటీ ప్రతినిధులు కొలుగూరి వేంకటేశ్వర్ రావు, రవీందర్ రెడ్డి,పోలు కిషన్, గంగారపు రమేష్, మృత్యుంజయ మహా దేవాలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చల్ల మోహన్ రెడ్డి, సంగెం లక్ష్మణ్ రావు, కర్ణాకర్,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి. ఐ.పి.యస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అను మతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే



అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు.జన సంచారం మరియు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు.

# ఎక్స్ ప్లోజివ్ జిఎం కార్యాలయం తాళాలు తెరుచుకునేనా...?

## - జిఎం పోస్టు భర్తీ జరిగేనా...

**సూర్య సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఎక్స్ ప్లోజివ్ అండ్ బ్లాస్టింగ్ కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జనరల్ మేనేజర్ పోస్టు భర్తీ జరిగేనా అనే అనుమానాలు వెలువడుతున్నాయి. గతంలో ఈ పోస్టు లేదు. కాగా ప్రత్యేకంగా ఎక్స్ ప్లోజివ్ ప్లాంట్లు కోసం జిఎం పోస్ట్ ను ఏర్పాటు చేశారు. సెంటినరీ కాలనీ లో ఆర్జీ-3 ఎస్ఎంఎస్ ప్లాంట్, మణుగూరు లో మరో ఎస్ఎంఎస్ ప్లాంట్ ఉండగా, నూతనంగా మందమర్రి లో మరో ప్లాంట్ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేశారు. వీటి కొరకు ఈ జిఎం పోస్ట్ ను




ఏర్పాటు చేశారు. జీఎంలు గా ఎస్.ఎన్. శివకుమార్, నాతేం వెంకటేశ్వర్లు, ఎల్.వి.సూర్యనారాయణ, తివారి, డి.బైద్య లు పనిచేసారు. కాగా ఎస్ఎంఎస్ ప్లాంట్లపై ఆర్జీ-3, మణుగూరు జిఎంలకు స్టాట్యూటరీ ఉండగా మధ్యలో తొలగించారు. తిరిగి వీరికే స్టాట్యూటరీ తో పాటు పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఈ క్రమంలో ఇక్కడ పనిచేస్తున్న డి.బైద్య ను రామగుండం రీజియన్ క్వాలిటీ కి బదిలీ చేశారు. ఇక అప్పటి నుండి ఈ పోస్టు ఖాళీ గా ఉంది. ఈ పోస్ట్ ను భర్తీ చేస్తారా లేదా అనేది సందిగ్ధం నెలకొంది. సెంటినరీ కాలనీ లోని ఎక్స్ ప్లోజివ్ జీఎం కార్యాలయం తాళాలు తెరుచుకుంటాయా లేదా అనేది సందిగ్ధం నెలకొంది.

# ఆలయాల అభివృద్ధికి అధిక నిధులు మంజూరు

## - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్యరాయికల్**

జగిత్యాల నియోజకవర్గం లో ఆలయాల అభివృద్ధికి అత్యధిక నిధులు మంజూరు చేయించడం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ మండలం భూపతి పూర్ గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం లో జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని,భగవంతుని ఆశీస్సులతో అందరూ బాగుండాలని కోరుకుంటున్నానని అన్నారు. మన హిందూ ధర్మాన్ని ప్రేమిస్తూ ఇతర మతాల ను గౌరవించడం హిందూ సాంప్రదాయం అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు అర్చకులు, పాలకవర్గ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే వెంట రాయికల్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోర హనుమండ్లు, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్రావు,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, నాయకులు కోల శ్రీనివాస్,గన్నె రాజిరెడ్డి,పడిగేల



రవీందర్ రెడ్డి,మద్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్,కొండల్ రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు ఆత్మహత్య

**సూర్య - మానకొండూర్**



జీవితంపై విరక్తి చెంది ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మానకొండూరు మండలం లక్ష్మీపూర్ కు చెందిన పవన్ కళ్యాణ్ (22) అనే యువకుడు తల్లి,తండ్రి ఆరుబయట నిద్రిస్తుండగా సోమవారం అర్ధరాత్రి ఇంట్లోకి వెళ్లి సీలింగ్ ఫ్యాన్కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

# పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలం లో 12 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గణేష్ తెలిపారు. నాలుగు రోజుల క్రితం దేవరాజ్ అనే వ్యక్తి విద్యుత్ షాక్ తో మరణించగా, డబ్బులు డిమాండ్ చేస్తూ అతని మృతదేహాన్ని రోడ్డుపై ఉంచి వాహనదారులకు, పోలీసులకు ఇబ్బందులు కలిగించే విధంగా ధర్నా రాస్తారోకో చేసినందుకు మంగళవారం రోజు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..ఎవరైనా సరే ఏదైనా సమస్య వస్తే పరిష్కారం చేసుకునే విధంగా మాట్లాడుకోవాలి తప్ప రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకోలు చేస్తూ,వాహనదారులకు పోలీస్ విధులకు ఆటంకం కలిగిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ముస్తాబాద్ మండల ప్రజలకు హెచ్చరించారు.

# అనంతారం లో ఘోర రోడ్డు ప్రమాదం.

## - ఇల్లంతకుంట మండలంలో విషాదం

**సూర్య,ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలం లో విషాదం చోటు చేసుకుంది. టిప్పర్ ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన ఇల్లంతకుంట మండ లంలోని అనంతారం గ్రామ శివారులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామానికి చెందిన నక్క శంకరయ్య(55) అనే వ్యక్తి టీవీస్ ఎక్స్ ఎల్ పై వస్తున్న క్రమంలో అనంతారం వద్ద టిప్పర్ ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో శంకరయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృత దేహం గుర్తు పట్టని విధంగా టిప్పర్ వెనుక టైర్ల కింద నుజ్జు నిజ్జయింది. విషయం తెలవగానే సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ కే.శ్రీకాంత్ గౌడ్ మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం సిరిసిల్ల మార్చురికి తరలించారు.కుమారుడు రాకేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

**నుజ్జు నుజ్జయినశవాన్ని ఎత్తిన పోలీసులు.**

అనంతారం గ్రామ శివారులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నుజ్జు నుజ్జయిన శవాన్ని పోలీసులు పారలతో దగ్గరికి చేసి వాహనంలోకి వేశారు.ఎస్సై కే.శ్రీకాంత్ గౌడ్, పోలీస్ కానిస్టేబుల్స్ కుంట శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, విఆర్ కానిస్టేబుల్ విజయ్, హోం గార్డు బాబు చందర్ లు చేసిన పని తీరు భేష్ అని మండల ప్రజలు కొనియాడారు.

# స్కానింగ్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ

**సూర్య జగిత్యాల**

రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు స్కానింగ్ సెంటర్లను ప్రోగ్రాం ఆఫీసర్, మాత శిశు సంరక్షణ



అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెంటర్లలోని రికార్డులను,స్కానింగ్ యంత్రాన్ని పరిశీలించారు. ఫారం ఎఫ్ నివేదికలు ఆన్లైన్లో సబ్మిట్ చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల 5 లోపు మోతేవాడలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఫారమ్ ఎఫ్ లు సబ్మిట్ చేయవలసిందిగా ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డేకాయ్ ఆపరేషన్ కమిటీ సభ్యులు గైనకాలజిస్ట్ డాక్టర్ సాయి సుధా, సఖి కోఆర్డినేటర్ లావణ్య, అశ్విని, హెల్త్ ఎడ్యుకేటర్లు భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం, ఆరోగ్య పర్యవేక్షకులు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల పై తనిఖీలు

**సూర్య-గోదావరిఖని:**

గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల పై రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న తనిఖీల్లో భాగంగా మంగళవారం పట్టణంలో కుటుంబ సంక్షేమ, ప్రజారోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం నుండి వచ్చిన ప్రత్యేక బృందం తనిఖీలు చేపట్టింది. గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టం ప్రకారం, గర్భాధారణ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, ప్రోత్సహించిన వారికి చట్టరీత్యా 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి




డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి హెచ్చరించారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేయడం వల్ల గర్భంలోని శిశు లింగాన్ని తెలుసుకుని బాలిక అని తెలిస్తే అబార్షన్ చేయించే నాగరిక క్రూరత్వం విచ్చలవిడిగా పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గర్భస్థ శిశువును కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. తనిఖీల్లో భాగంగా పట్టణంలోని లోటస్ స్కానింగ్ సెంటర్, విజయ ఫెర్టిలిటీ సెంటర్ లను ప్రత్యేక వైద్య బృందం తనిఖీలు చేపట్టి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. తదుపరి ధర్మారంలోని సూర్య ఆదిత్య నర్సింగ్ హోమ్ లోని స్కానింగ్ సెంటర్ ను కూడా తనిఖీ చేపట్టారు. ఈ ఆసుపత్రిలో రికార్డు ల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో తనిఖీ బృందం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తనిఖీల్లో డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ వాణిశ్రీ, డేటా ఎంట్రీ ఆపరేటర్ సదానందం పాల్గొన్నారు.

## భాజపా నాయకుల సంబరాలు

**సూర్య - మానకొండూర్:**



ఉమ్మడి కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో భాజపా మద్దతు పలికిన అభ్యర్థి మల్క కొమరయ్య తొలి ప్రాధాన్యత ఓట్లతో టీచర్ ఎమ్మెల్సీగా భారీ విజయం సాధించడం పట్ల మానకొండూర్ లో బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బిజెపి మండల అధ్యక్షులు కందిరాజు రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులతో కలిసి బాణసంచా కాల్చారు. ద్విచక్ర వాహనాలతో కరీంనగర్ లో నిర్వహించే విజయోత్సవ ర్యాలీకి మానకొండూరు నుండి భారీగా తరలి వెళ్లారు. అనంతరం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కర చారి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య విజయం మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలవడం అందరికీ ఉత్సాహాన్ని ఇచ్చిందని తెలిపారు.విజయం కోసం కమలం పార్టీ పక్కా వ్యూహం అమలు చేసిందన్నారు.ఆయన విజయం కోసం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విస్తృతంగా ప్రచారం చేశారన్నారు. దీంతో సులువుగా విజయం వరించి ందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని దానికి నిదర్శనమే కొమురయ్య గెలుపు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, మియ్యపురం, మాచర్ల కోటేశ్వర్, తిరుపతి రాజ్,ప్రదీప్,సునంద్, మీసా రమణయ్య, అశ్విన్ తేజ,కొండ్ర హరీష్ తదితరులు ఉన్నారు.

## స్థూలకాయం పై అవగాహన ర్యాలీ

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఒకప్పుడు 60 ఏళ్ల వారికి స్థూలకాయం వచ్చేదని ఇప్పుడు జంక్ ఫుడ్ వల్ల చిన్న పిల్లలకు వస్తుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్,మహిళా అధ్యక్షురాలు డాక్టర్ లీలా శిరీషా అన్నారు.ప్రపంచ స్థూలకాయ దినోత్సవం పురస్కరించుకొని




సిరిసిల్ల ఐఎంఏ, మెడికల్ విద్యార్థులచే పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ పాత బస్టాండ్ వరకు సాగింది.ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్,మహిళా విభాగం అధ్యక్షురాలు లీలా శిరీషా మాట్లాడుతూ ఒబిసిటీ వ్యాధి ఒకప్పుడు 60 సంవత్సరాలు దాటిన వారికి వచ్చేదని కాలక్రమేనా మనం తీసుకునే కల్తీ ఆహారాల వల్ల చిన్న పిల్లలకు వ్యాప్తి చెందుతుందని అన్నారు. దీనిని అరికట్టాలంటే మిత ఆహారం తీసుకోవాలని, రోజు వ్యాయామం చేయాలని అన్నారు.జంక్ ఫుడ్ తీసుకోవద్దని సూచించారు.స్థూల ఖాయం వల్ల క్యాన్సర్,బిపి తదితర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నల్ల మధు,తడుక సాయికుమార్, అభినయ్,శోభారాణి,అరుణ,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలోని ఎల్లమ్మ టెంపుల్ వద్ద కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి అక్కడ పేకాడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారి వద్ద నుండి రూ. 500 నగదు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ ఎల్ శ్రీకాంత్ తెలిపారు.

## విజయోత్సవ సంబరాలు

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిజెపి పార్టీ అభ్యర్థి మల్కా కొమరయ్య ఎమ్మెల్సీ టీచర్స్ ఎన్నికల్లో విజయం సాధించడం పట్ల హర్షిస్తూ టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసిన బిజెపి



శ్రేణులు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు,ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు,పోకల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు సిలివేరి ప్రశాంత్, గోనపల్లి శ్రీనివాస్,ఇటికల మహేందర్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఆసాని ప్రభాకర్ రెడ్డి,ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కన్నె అరుణ్,%గదీఙ% మోర్చా అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్,జంగం కిషన్, బక్కశెట్టి రాజు,భాస్కర్ గౌడ్,రెడ్డిమల్ల ఆశీర్వాద్,జీవన్ రెడ్డి, లక్ష్మారెడ్డి,కటకం మధుసూదన్,మ్యాకల సురేష్,గొగు పర్షయ్య,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి విజయోత్సవ సంబురాలు

**సూర్య చొప్పదండి**

భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య విజయం



సాధించడంతో బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం చొప్పదండి ఎన్టీఆర్ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ విజయంతో ఉపాధ్యాయ లోకంలో బిజెపిపై ఉన్న అపారమైన విశ్వాసం, నమ్మకం మరింత బలపడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బైరగోని కిట్టు గౌడ్, బిజవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల మల్లేశ్, నాయకులు బత్తిని ప్రశాంత్, ఎడవెల్లి రాజారాం, జిట్ట కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ

**సూర్య వీణవంక**

వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో బజాజ్ షోరూమ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుంది. ఈ సందర్భంగా వల్భాపూర్ లో ఉన్న వి - 11



క్రికెట్ టీమ్ కు కామిడి శ్రీనివాస్ రెడ్డి టీషర్ట్ లు, అదే విధంగా లగాన్ టీమ్ కు పోరెడ్డి తిరుపతి రెడ్డి వైట్ టీషర్ట్ లు బహుకరించటం జరిగింది. వీరిద్దరికి కూడా రెండు క్రికెట్ టీమ్ ల తరుపున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య వెల్గటూర్**

వెల్గటూర్ గీతా పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవ ర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గడ్డం సత్యనారాయణ గౌడ్ ఉపాధ్య క్షులుగా మోత్కూరి శేఖర్ గౌడ్



కార్యవర్గ సభ్యులుగా బందెల నరేష్, మెరుగు అశోక్, బందెల రాజయ్య, సింగం లక్ష్మీనారాయణ, బందెల పెద్ద నర్సయ్య, రంగు చిన్నయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బీసీ రుణాలు ఎటువంటి అవకతవకలు లేకుండా మంజూరు చేయాలి

**సూర్య కొత్తపల్లి.**

గత ప్రభుత్వంలో అనుసరించిన విధంగా ఎటువంటి తారతమ్యాలు లేకుండా మధ్యతరగతి బిసి కులస్థులకు బిసి రుణాలను మంజూరు చేయాలని బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వంలో కొంతమంది నాయకులు కమిషన్లకు ఆశపడి నిరుద్యోగులను ఇబ్బందులకు గురిచేసి ఎటువంటి రుణాలను మంజూరు చేయకుండానే ఎత్తివేసారని ఈసారి బిసి రుణ మంజూరులో ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా నిజమైన లబ్దిదారులకు లబ్ది చేకూర్చే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఆయన వెంట బీసీ రాజ్యాధికార సమితి నాయకులు పాల్గొన్నారు.

## హలాల్ వద్దు జట్కా ముద్దు పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య చొప్పదండి**

హిందువులు జట్కా మాంసాన్ని మాత్రమే స్వీకరించాలని హలాల్ ను త్యజించాలని చొప్పదండి ఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపు నిచ్చారు.చొప్పదండి మండలం



దేశాయిపేట గ్రామంలో హిందు చైతన్య వేదిక ఆధ్వర్యంలో హలాల్ వద్దు - జట్కా ముద్దు పేరుతో దేశాయిపేట మాజీ సర్పంచ్ గుంట రవి ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక నిజమైన హిందువు హిందువుగా, ముస్లిం ముస్లిం గా, క్రైస్తవుడు క్రైస్తవుడుగా జీవించడమే నిజమైన సెక్యులరిజమని హిందువులు నూటికి నూరు శాతం తన ఆచార వ్యవహారాలను తూచా తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు.తమ ఇళ్లల్లో జరిగే శుభ అశుభ కార్యక్ర మాలలో హలాల్ మాంసాన్ని వడ్డించడం వలన విందుకు హాజరైనటు వంటి హిందువులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుచేత కేవలం జట్కా మాంసాన్ని మాత్రమే వడ్డించాలని కోరారు. కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా కన్వీనర్ ధ్యావా సంతోష్ కుమార్, గుర్రం ఆనంద రెడ్డి, పాకాల మహేష్, కనకం శ్రీనివాస్, ముదిగంటి సురేష్ ముదిగంటి అశోక్, గుండె వెంకటేష్, దండే రవీందర్, రాచకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడు లో బీజేపీ శ్రేణుల సంబరాలు

**సూర్య ఎలిగేడు**

ఉమ్మడి మెదక్ నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో నరేంద్ర మోడీ న్యాయకత్వాన్ని బలపరుస్తూ బిజెపి అభ్యర్థి మల్క



కొమరయ్య ఘన విజయం సాధించడం పట్ల ఎలిగేడు మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌక్ లో మంగళవారం పటాకులు కాల్చి, సీట్లు పంపిణీ చేసి, బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయు లకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో నాయకులు గాదె రంజిత్ రెడ్డి, గుజ్జుల మల్లారెడ్డి, గర్రెపల్లి నారాయణ స్వామి,కొత్తిరెడ్డి వేణు గోపాల్ రెడ్డి, మల్లారపు అంజయ్య, రాయపాక మనోహర్, కోడూరి శ్రీనివాస్, అమరగండ గంగయ్య, ఎడ్ల సతీష్, అడ్డగుంట తిరుపతి, మ్యాదర వేణి రవీందర్, సత్య నారాయణ రెడ్డి, బోగే కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో ఘనంగా శంభు స్వామి జాతర

**సూర్య చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని ప్రాచీన శివ కేశవ ఆలయం లో ప్రతి యేటా ఫాల్గుణ మాసం శుద్ధ పంచమి రోజున నిర్వహించే శంభు స్వామి జాతర మంగళవారం ఎంతో వైభవంగా జరిగింది.ఉదయం 4 గంటలకు స్వామి వారికి అర్చన, అభిషేకంతో



పూజలు ప్రారంభం అయ్యాయి.భక్తులు ఉదయం నుండే స్వామి వారి దర్శనం కోసం బారులు తీరారు. శివ కేశవులను దర్శించుకొని తీర్థ, ప్రసాదాలను అందుకున్నారు. వివేకానంద యూత్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. చలువ పందిళ్ళు, త్రాగు నీరు, వైద్య సౌకర్యం, దుకాణాలు,పార్కింగ్ వంటి ఏర్పాట్లు చేశారు.చొప్పదండి మండలంతో పాటు కరీంనగర్, జూలపల్లి, రామడుగు, ఎలిగేడు, ధర్మారం తదితర మండలాల నుండి భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.ఎస్ ఐ గొల్లపల్లి అనూష ఆధ్వర్యంలో పోలీస్ లు బందోబస్త్ నిర్వహించారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ ధర్నా

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలని, సిరిసిల్ల మున్సిపల్‌లో స్థానికంగా నేలకొన్న పిఎఫ్,పి ఆర్ సి ఇతర సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు కార్మికులు ధర్నా చేపట్టి కమిషనర్ సమ్మయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా పేరుకు పోయిన చెత్తా,చెదారం మురుగు, వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ప్రజలకు సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీని నెరవేర్చడం లేదని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ బాధ్యతలు చూస్తూ మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల మున్సిపల్‌లో పనిచేస్తున్న కార్మికులకు సంబంధించి ఏళ్ల తరబడి పీఎఫ్ సమస్యలకు పెండింగ్‌లో ఉన్నాయని, పిఆర్సి పెండింగ్ ఏరియర్స్ బకాయిలు రావాల్సి ఉందని అన్నారు. మున్సిపల్ అధికారులకు కార్మికులతో పని చేయించుకోవడంపై ఉన్న శ్రద్ధ వారి సమస్యలను పరిష్కరించడంపై లేదన్నారు. మున్సిపల్ కార్మికులు స్థానికంగా ఉన్న పెండింగ్ సమస్యలతో సతమతమవుతున్నారని ఇప్పటికైనా కమిషనర్ స్పందించి వారం రోజుల లోపు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని లేకుంటే రానున్న రోజుల్లో కార్మికులందరూ పనులు బంద్ చేసి సమ్మెకు వెళ్లడానికి కూడా సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సుల్తాన్ నర్సయ్య, కాసారపు శంకర్రా, జయ్య, బాలయ్య,దేవరాజు,భారతవ్వ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా నిర్వహిస్తున్న మెడికల్ ల్యాబొరెటరీల సీజ్

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలో అనుమతి లేకుండా నిర్వహింపబడుచున్న ల్యాబొరేటరీ లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మంగళ వారము రోజున ఆకస్మికముగా తనిఖీ చేశారు. ఇందులో భాగముగా పాత బస్సు స్టాండ్ సమీపములోగల దుర్గా ల్యాబ్ ను సీజ్ చేయడము జరిగినది. సమీపములోని లక్ష్మి ల్యాబ్ మూసి ఉండడము వలన వెంటనే రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకోవలసిందిగా ఫోన్ సంభాషణ ద్వారా ఆదేశించనైనది. జంబి గద్దె సమీపములో గల కేర్ ల్యాబ్ ను సీజ్ చేశారు. తేజస్విని ల్యాబ్ మూసి ఉండడము వలన వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకొవాలని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రయివేట్ ఆసుపత్రులు, దయాగ్నొస్టిక్ సెంటర్లు, ఆయుష్ ఆసుపత్రులు, డెంటల్ ఆసుపత్రులు, కంటి ఆసుపత్రులు మెడికల్ ల్యాబొరేటరీలు అన్నియు విధిగా క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ ఆక్ట్ 2010 క్రింద రిజిస్టర్ చేసుకొనవలసిందిగా తెలియచేయడమైనది. ఇంతకూ మునుపు రిజిస్టర్ ఆయిన ఆసుపత్రులు గడువు ముగియక ముందు రేనివల్ కొరకు దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలియపరచనైనది. గడువు ముగిసిన పిమ్మట దరఖాస్తు చేసుకొనినచో గడువు ముగిసిన తేదీ నుండి దరఖాస్తు చేసుకొనిన తేది నాటికి క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ ఆక్ట్ రూల్ 25 (1) క్రింద రోజుకు 100/- చొప్పున జరిమానా విధించబడును అని అన్నారు.

## మల్యాలలో బిజెపి నాయకులు సంబరాలు

**సూర్య మల్యాల**



టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్కా కొమురయ్య భారీ మెజార్టీతో విజయం సాధించడంతో మంగళవారం మండల కేంద్రం అంగడి బజార్లో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారుఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గాజుల మల్లేశం, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటస్వామి యాదవ్, బోట్ల ప్రసాద్, బల్వంతపూర్ మాజీ ఎంపిటిసి సంఘని రవి, కొక్కెర మల్లేష్ యాదవ్ యాదవ సంఘం మండల అధ్యక్షుడు సంఘ శ్రీనివాస్. తడక హనుమంతు, కటకం లత, అవుదుర్తి రమ, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంకు విరాళం

**సూర్య-కథలాపూర్**

శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాల యంకు మంగళ వారం తునికి అశోక్ - లావణ్య, వామనమూర్తి, విజయ సారథిలు విరాళం అందజే శారు. దేవాలయంలో మరమ్మత్తుల నిమిత్తం తమ వంతుగా రూ: 50 వేల నగదును దేవాలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ పాయికారి మురళి, మాజీ సర్పంచు మొలిగె శ్రీనివాస్,మాజీ ఛైర్మన్ జిల్లా సత్యనారాయణ, దేవాలయ కమిటీ సభ్యులు తోట గంగారెడ్డి, పంజాల రాములు, కొప్పెర మహిపాల్ రెడ్డి, జుంబర్తి రమేశ్, పాయికారి సురేష్, తునికి శ్రీనివాస్, కల్లెడ లింగం ఉన్నారు.

## బీజేపీ శ్రేణుల సంబరాలు...

**సూర్య గంభీరావుపేట**



ఉమ్మడి కరీం నగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ గా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మల్క కొమురయ్య భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా మంగళవారం గంభీరావుపేట బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి ఘనంగా స్థానిక బిజెపి నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు గంట అశోక్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఫలితాల్లో కూడా బిజెపి గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా భారతీయ జనతా పార్టీ ప్రతి గ్రామంలో జెండా ఎగరవేస్తుందని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కోడే రమేష్, నాయకులు విగ్నేష్ గౌడ్, పర్శ గౌడ్, లక్ష్మం పురం రాజు గౌడ్, సత్యనారాయణ, నాగరాజు గౌడ్, ఆంజనేయులు, నర్సింలు, పుల్కా నాయక్, మల్లేష్ యాదవ్, రాజిరెడ్డి, స్వామి, బిక్షపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**- ఎస్సై సుధీర్ రావు**

**సూర్య, రాయికల్**



విద్యార్థులు చెడు వ్యసనాలైన మాదక ద్రవ్యాలకు,మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటేనే చదువులో రాణించవచ్చు అని రాయికల్ ఎస్సై సుదీర్ రావు అన్నారు. పట్టణంలోని విస్డం హై స్కూల్ నూతన భవనంలో ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు కళాబృందం జగిత్యాల వారిచే ఏర్పాటుచేసిన సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలన,ట్రాఫిక్ నియమాలు,సామాజిక రుగ్మతలు, మూఢనమ్మకాలు,ఆధునిక చట్టాలపై అవగాహన అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రమశిక్షణగా ఉంటూ తల్లిదండ్రులు గురువులకు గౌరవం ఇస్తేనే,భవిష్యత్తులో ఉన్నత స్థానం పొందవచ్చు అని అన్నారు. అనంతరం హై స్కూల్ విద్యార్థులకు పవర్ ఆఫ్ సెల్ఫ్ కంట్రోల్ అనే అంశం మీద సీనియర్ సైకాలజిస్ట్ శ్రీహరి తిరునగరి విద్యార్థులకు అవగాహన కలిగించారు. సామాజిక మాధ్యమాలు టీవీ వీడియో గేమ్స్‌ల కంట్రోల్ ఉండాలన్నారు. తల్లిదండ్రులు ఇంట్లో బయట మీ పిల్లలను వారి ప్రవర్తనను నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. డిజిటల్ కోచ్ లు విశ్వక్సేన్, అమీర్, ఉదయ్ లు తల్లిదండ్రులకు డిజిటల్ ఎడ్యుకేషన్ పై అవగాహన కలిగించారు. సాఫ్ట్ స్కిల్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ధృవపత్రాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి,డైరెక్టర్ నివేదిత రెడ్డి,ఇంపాక్ట్ ట్రేట్కనర్ పావని,హెడ్ కానిస్టేబుల్ లింగమూర్తి, కానిస్టేబుల్ అశోక్,పోలీస్ కళాబృందం ఇంచార్జ్ కమల్,గాయకులు రమేష్,పోషకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి..

**- కడారి రాములు**

**సూర్య సిరిసిల్ల టౌన్**



వేములవాడ దేవస్థాన కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలంటూ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు అన్నారు. జిల్లా ఏఐటీయూసీ కార్మిక భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వేములవాడ దేవస్థానం కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగాను, కాంట్రాక్టు వ్యవస్థను తొలగించాలని,కార్మికులకు 8 గంటల పని విధానాన్ని, కనీస వేతనం 26 వేలు,ఈఎస్ఐ,పిఎఫ్, ప్రమాద బీమాతో పాటు హెల్త్ కార్డులను అమలు చేయాలని కోరారు. కార్మికుల జీతాలను దేవస్థానం నుండే చెల్లించే విధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు,నాయకులు మీసం లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## మండల ఎంపీడీవో కార్యాలయంలో సమీక్షా సమావేశం

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ, యంపిఓ, ఏ.పి.ఓలు పంచాయితీ కార్యదర్శులు,ఈ-పంచాయితి కంప్యూటర్ ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించుట, డి ఎస్ ఆర్ యాప్ ఎంట్రీ, ఇంటిపన్ను 100% వసూలు చేయాలని,లైబ్రరీ సెస్ జమ చేయుట, ఎల్ఆర్ఎస్ ధరకాస్తు దారులనుండి ఫీజు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, షార్ట్ ఫాల్ దరకాస్తులను మరోసారి అప్లోడ్ చేయుట,అన్ని రికార్డు ల అప్డేట్,ఉపాధి హామీ పనులు నిర్వహణ, నర్సరీ నిర్వహణ,2024-25 బడ్జెట్ తయారీ, ఎం పి డబ్ల్యూలకు ఇన్సూరెన్స్ కల్పించుట,సెల్ టవర్‌ల సమాచారం,గ్రామంలో ఉన్న అన్ని దుకాణంలు గుర్తించి రిజిస్టర్ వ్రాసి ట్రేడ్ లైసెన్స్‌ల వసూలు చేయుట,ఐ హెచ్ హెచ్ ఎల్ లబ్ధిదారుల డాక్యుమెంట్ వెరఫికేషన్ చేయాలని సూచించారు.

## కుటుంబ నియంత్రణ పై అవగాహన

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఎ ఎన్ ఎం, ఎం ఎల్ హెచ్ పి,ఆశ కార్యకర్తలకు కుటుంబ నియంత్రణ, అంటు వ్యాధులపై వైద్యాధికారి సిందూజ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండ తీవ్రత, దాని వల్ల వచ్చే వడ దెబ్బ, గ్రామాల్లో తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ శ్రీధర్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని ఇట్టి పరీక్ష కేంద్రంలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 136 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 84 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు చీఫ్ సూపరెండెంట్ కృపాకర్ తెలిపారు. ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని విద్యార్థులు ఉదయం 8 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకొని హాజరుకావాలని అన్నారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించామని అన్నారు.

## ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి గొల్ల కేతమ్మ జాతర మహోత్సవం

**- హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలంలోని కట్కాపూర్ బీర్పూర్ మండలంలోని రంగసాగర్ గ్రామాల మధ్య ఉన్న వెన్నముద్దల గండి శ్రీ మల్లికార్జున స్వామి గొల్ల కేతమ్మ జాతర మహోత్స వం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల మాజీ సర్పంచులు రాజమౌళి,భక్కయ్య,ఎంపిటిసిలు,గ్రామ యాదవ సంఘం నాయకులు మాదం మల్లేశం,ఇరు మండలాల నాయ కులు రామచంద్రావు,మల్లారెడ్డి, గ్రామ యాదవ సంఘం నాయకులు యూత్ సంఘాల నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.